

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్

JORDAR TELUGU DAILY ధి తెలుగు దినపత్రిక


అవినీతి అంతం - మా పంతం



కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 302 శుక్రవారం, నవంబర్ 20 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

కొనుగోలు కేంద్రాలలో నిలిచిపోయిన ధాన్యం సేకరణ

- పడిగాపులు కాస్తున్న అన్నదాతలు..
- రంగంలోకి దళారులు!
- ప్రభుత్వ కొత్త నిబంధనలతో మిల్లర్ల పీటముడి..
- ఇబ్బందుల్లో రైతులు



(జోర్దార్ ప్రతినిధి కరీంనగర్)

ఉమ్మడి రాష్ట్రం నాటి నుండి తెలంగాణలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, రైతులు పండించిన ధాన్యాన్ని గ్రామ స్థాయిలోనే కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు సేకరించడం ఒక ఆనవాయితీగా వస్తోంది. సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు కేటాయించి, నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం ద్వారా అన్నదాతలకు భరోసా కల్పించే వ్యవస్థ కొనసాగుతోంది. ఇటీవల కాలంలో సన్న రకం ధాన్యానికి బోనస్ ప్రకటించడం వంటి చర్యలు రైతులకు మరింత ఊరటనిచ్చేవిగా కనిపించాయి. అయితే, ఈ సీజన్‌లో ప్రజాప్రతినిధులు కొనుగోలు కేంద్రాలను అట్టహాసంగా ప్రారంభించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణ ప్రక్రియ ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ కొత్త నిబంధనలు -- మిల్లర్ల ఒప్పందాల జాప్యం:

ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలు, అంక్షల విషయంలో రైస్ మిల్లర్లకు, ప్రభుత్వానికి మధ్య స్పష్టత రాకపోవడంతో కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలింపు (లిఫ్టింగ్) పూర్తిగా నిలిచిపోయింది. కేంద్రాలు తెరుచుకున్నా ఒప్పందాలు ఖరారు కాకపోవ డంతో, రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి రోజుల తరబడి పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడింది.

రంగంలోకి దళారులు -- పడిపోతున్న ధరలు:

కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిలిచిపోవడం, అకాల వర్షాల భయం వంటి కారణాలతో రైతులు అనివార్యంగా ప్రైవేట్ వ్యాపారులు, బ్రోకర్లను ఆశ్రయించాల్సి వస్తోంది. సీజన్ ప్రారంభంలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే కొంత ఎక్కువ ధర చెల్లించి సన్న, దొడ్డు రకాలను కొనుగోలు చేసిన ప్రైవేట్ వ్యాపారులు, ఇప్పుడు కేంద్రాల వద్ద జాప్యాన్ని ఆసరాగా చేసుకుని రోజురోజుకు ధరలను తగ్గిస్తూ కొనుగోలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం కొనుగోలు కేంద్రాల నుండే దళారులు ధాన్యాన్ని తక్కువ ధరకు తరలించుకుపోతున్న పరిస్థితి నెలకొంది.

ప్రభుత్వ ఖజానాకు మార్కెట్ ఫీజు నష్టం:

ధాన్యం కొనుగోళ్లు అధికారిక మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల ద్వారా జరగకుండా, ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన మార్కెట్ ఫీజు రూపంలో రాష్ట్రవ్యాప్తంగా కోట్ల రూపాయల ఆదాయానికి గండి పడే ప్రమాదం ఏర్పడింది.

ఇంటర్మీడియట్ గోదాములపై అధికారుల వెనుకడుగు

మిల్లర్లు ముందుకు రాని పక్షంలో ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోదాములలో నిల్వ చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయి అధికారులు అందుకు సుముఖత చూపడం లేదని తెలుస్తోంది. నిల్వ చేసిన ధాన్యాన్ని భవిష్యత్తులో వేలం వేసినా లేదా ఇతరులకు కేటాయించినా తేమ, ఎలుకలు లేదా ఇతర కారణాల వల్ల 'తరుగు' (వెయిట్ లాస్) వచ్చే అవకాశం ఉంటుంది. ఆ తరుగుకు తమనే బాధ్యులను చేస్తూ ప్రభుత్వం ఎక్కడ చర్యలు తీసుకుంటుందోనన్న భయంతో అధికారులు గోదాముల వైపు మొగ్గు చూపడం లేదు.

కరీంనగర్ జిల్లాలో క్షేత్రస్థాయి ఆందోళన:

ముఖ్యంగా వరి సాగు ఎక్కువగా ఉండే కరీంనగర్ జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ, ఏ ఒక్క కేంద్రం నుండి కూడా ధాన్యాన్ని పూర్తిస్థాయిలో సేకరించడం లేదని రైతులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల రాబోయే రోజుల్లో ఈ సమస్య మరింత జటిలమయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతు న్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఏర్పడిన ప్రస్తుత ప్రతిష్టంభన కేవలం రైతుల ఆర్థిక నష్టానికే కాకుండా, ప్రభుత్వ ఆదాయానికి మరియు అధికార యంత్రాంగం పనితీరుకు కూడా సవాలుగా మారింది. ఇంటర్మీడియట్ గోదాముల వంటి ప్రత్యామ్నాయ మార్గాల కంటే, ప్రభుత్వం తమ కొత్త నిబంధనలపై పునరాలోచించి రైస్ మిల్లర్లతో తక్షణమే ఒప్పందాలు కుదుర్చుకోవడమే సరైన మార్గంగా కనిపిస్తోంది. నేరుగా మిల్లులకు ధాన్యాన్ని కేటాయించే ప్రక్రియను వేగవంతం చేస్తేనే దళారుల దోపిడీకి అడ్డుకట్ట పడుతుంది; తద్వారా ప్రభుత్వానికి, అధికారులకు భారం తగ్గడమే కాకుండా కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురుచూస్తున్న అన్నదాతకు నిజమైన ఊరట లభిస్తుంది.

రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రత్యేక ఎన్‌హెచ్‌సీ భవనం ప్రారంభం

జిల్లా కలెక్టర్ చొరవ.. డీఆర్‌డీఓ గీత ప్రత్యేక కృషితో నాగంపేటలో అందుబాటులోకి నూతన భవనం





(జోర్దార్ ప్రతినిధి, జమ్మికుంట)

గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగులకు మెరుగైన పునరావాస సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైబర్‌హుడ్ హెల్ప్ సెంటర్ (ఎన్‌హెచ్‌సీ)లకు ప్రభుత్వం ప్రత్యేక భవనాలు నిర్మిస్తోంది. వీబీ గ్రామీణ పథకం ద్వారా ఒక్కో కేంద్రానికి రూ. 10 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ, డీఆర్‌డీఓ శ్రీమతి మాచా గీత కృషి, నిరంతర పర్యవేక్షణతో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం నాగంపేటలో రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రత్యేక ఎన్‌హెచ్‌సీ భవనాన్ని నిర్మించారు. నూతన భవనాన్ని ఎంపీడీఓ, స్థానిక సర్పంచ్ ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా దివ్యాంగ బాలబాలికలకు ఫిజియోథెరపీ, ప్రత్యేక విద్య, మేధో వైకల్యం కలిగిన పిల్లలకు శిక్షణ, పునరావాస సేవలు అందించనున్నారు. కుటుంబాలకు అవగాహన, మార్గదర్శకత్వం కల్పించడంతో పాటు దివ్యాంగుల్లోని సామర్థ్యాలను వెలికితీసి స్వయం సమృద్ధి దిశగా ప్రోత్సహించనున్నారు. గతంలో ప్రైవేటు భవనాల్లో కొనసాగిన కేంద్రాలకు ప్రభుత్వ ప్రత్యేక భవనాలు అందుబాటులోకి రావడం విశేషం. కార్యక్రమంలో సెర్ప్ డీపీఎం ఐబీ సమిళ్ల కరుణాకర్ రావు, ఏపీఎం కొమురయ్య, ఎంపీడీఓ, సర్పంచ్, పీఆర్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, సెర్ప్ సిబ్బంది, సంఘాల ప్రతినిధులు, ఫిజియోథెరపిస్ట్, ప్రత్యేక విద్యావేత్తలు పాల్గొన్నారు.

ఇంటర్ బోర్డులో అంతులేని నిర్లక్ష్యం.. ప్రక్షాళనకు మోక్షమెప్పుడు?

- 70 దరఖాస్తులు వచ్చినా ముందుకు సాగని ఈఆర్టీడబ్ల్యూ నియామక ప్రక్రియ
- సిలబస్ కమిటీల ఎంపికలో సీనియర్లకు అన్యాయం జరుగుతోందనే ఆరోపణలు


(జోర్దార్, తెలంగాణ బ్యూరో)

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలిలో విద్యా పరిశోధన, శిక్షణ విభాగం (ఈఆర్టీడబ్ల్యూ) పనితీరుపై విమర్శలు వెల్లువె త్తుతున్నాయి. ఇంటర్మీడియట్ విద్యా ప్రమాణాలను పెంపొం దించడం, పాఠ్యాంశాల రూపకల్పన, అధ్యాపకులకు శిక్షణ అంది ంచడం వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించాల్సిన ఈ విభాగంలో ఆశించిన మార్పులు కనిపించడం లేదనే ఆరోపణలు వ్యక్తమ వుతున్నాయి. విభాగాన్ని ప్రక్షాళన చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే అసంతృప్తి విద్యావర్గాల్లో నెలకొంది.

70 దరఖాస్తులు.. ముందుకు సాగని ప్రక్రియ!

గతంలో ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి హయాంలో ఈఆర్టీడబ్ల్యూ విభాగంలో పారదర్శకత తీసుకురావాలనే ఉద్దేశంతో ఓపెన్ యాక్సెస్ విధానంలో అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. ఈ ప్రక్రియకు సుమారు 70 మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ, నేటికీ నియామకాల వ్యవహారం కొలిక్కి రాలేదు. దరఖాస్తులను పరిశీలించి అర్హులకు అవకాశం కల్పించాల్సి ఉండగా, పాతవారినే కొనసాగించడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొత్తగా వచ్చిన దరఖాస్తులపై బోర్డు అధికారులు స్పష్టత ఇవ్వాలని అభ్యర్థులు కోరుతున్నారు.

సిలబస్ కమిటీల్లోనూ వివాదాలు



ఇంటర్మీడియట్ సిలబస్ రూపకల్పనకు సంబంధించి కమిటీల ఏర్పాటు సైతం చర్చనీయాంశంగా మారింది. సీనియారిటీ, బోధనా అనుభవం, పరిశోధనా అర్హతలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా 2008 బ్యాచ్‌కు చెందిన సీనియర్ అధ్యాపకులను పక్కనపెట్టి, 2012లో నియ మితులైన వారికి ప్రాధాన్యం కల్పించడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని కమిటీల్లో కనీసం బీఈడీ, ఎంఈడీ అర్హతలు లేనివారు, రిటైర్డ్ ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులకు చోటు కల్పించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

పైరవీలకే పెద్దపీట వేస్తున్నారా?

ఈఆర్టీడబ్ల్యూ నియామకాలు, సిలబస్ కమిటీల కూర్పులో రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నుంచి పైరవీలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హతలు, విషయ పరిజ్ఞానం, పరిశోధనా అనుభవం కంటే పలుకుబడికే ప్రాధాన్యం ఇస్తున్నారనే చర్చ సాగుతోంది. హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం, బోర్డు కార్యాలయానికి తరచూ రాకపోకలు సాగించడం, డిప్యూటేషన్ వంటి అంశాల ద్వారా కొందరు తమ పనులు చక్కబెట్టుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. మరోవైపు ప్రముఖ కోచింగ్ సెంటర్‌లో పనిచేస్తున్న పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడికి సైతం కమిటీలో స్థానం కల్పించారనే అంశం చర్చకు దారితీసింది.

విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశం

సిలబస్ రూపకల్పనలో నిపుణుల భాగస్వామ్యం లేకపోతే విద్యా ప్రమాణాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. రిటైర్డ్ అధ్యాపకులతో సిలబస్ తయారు చేయించడం వల్ల భవిష్యత్తులో తలెత్తే తప్పులను సరిదిద్దే బాధ్యత ఎవరు తీసుకుంటారనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. డిప్యూటేషన్‌పై లైబ్రేరియన్లను సైతం ఈఆర్టీడబ్ల్యూ విభాగంలో కొనసాగిస్తున్నారనే విమర్శలు బోర్డు పనితీరుపై సందేహాలను పెంచుతున్నాయి.

ఇప్పటికైనా ప్రక్షాళన చేపట్టాలి

జాతీయస్థాయిలో ఎన్సీఈఆర్టీ, రాష్ట్రస్థాయిలో ఎస్సీఈఆర్టీ తరహాలో పరిశోధనా నేపథ్యం, బోధనా అనుభవం, సబ్జెక్టుపై పూర్తి అవగాహన ఉన్న నిపుణులను ఈఆర్టీడబ్ల్యూలో నియమించాలని విద్యా నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి సబ్జెక్టుకు అర్హులైన అధ్యాపకులతో సిలబస్ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఓపెన్ యాక్సెస్ విధానంలో వచ్చిన 70 దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవడంతోపాటు, నియామకాల ప్రక్రియలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నతాధికారులు స్పందించి ప్రక్షాళన దిశగా చర్యలు చేపడతారా? లేక పాత విధానాలే కొనసాగుతాయా? అన్నది వేచి చూడాలి.

రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యువల్ సీఎం



హైదరాబాద్, నవంబర్ 19: బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజల ఆకాంక్ష అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. (గురువారం) భూపాలపల్లి నియోజకవర్గం నుంచి కేటీఆర్ సమక్షంలో పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ మాటలే నిజమవుతున్నాయ న్నారు. ఓట్ల కోసం తామెప్పుడూ అబద్ధాలు చెప్పలేద న్నారు. కాంగ్రెస్‌ను వాళ్ల ఎమ్మెల్యేలే తిడుతున్నారని.. అవినీతి ప్రభుత్వమని వాళ్లే చెప్తున్నారని తెలిపారు. తెలం గాణ వచ్చినప్పుడు ఐదు మెడికల్ కాలేజీలు ఉండేవని.. కేసీఆర్ హయాంలో 32 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క యాక్టింగ్‌లో కమలహాసన్‌ను మించిపోయారంటూ మాజీ మంత్రి ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తానంటూ భట్టి విక్రమార్క అఫిడవిట్‌తో హనుమాన్ గుడిలో ప్రమాణం చేశారన్నారు. క్రెడిట్ కార్డు లాంటిది భద్రంగా పెట్టుకోవాలని.. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. మూడేళ్లు గడిచినా ఆరు గ్యారంటీలను అమలు చేయలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పార్టీకి కాంగ్రెస్, బీజేపీ బానిసలంటూ దుయ్యబట్టారు. 'ఢిల్లీ వాళ్లు రాగానే సీఎం గజగజ వణుకుతారు. ప్రియాంక గాంధీ రాగానే బాడీ గార్డ్‌లాగా పక్కకు వెళ్తారు. రాహుల్ గాంధీ హైదరాబాద్‌లో బండి ఎక్కి వెళ్తుంటే.. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, మంత్రి వివేక్ వెంకటస్వామి యువత లెక్క వెనక ఉరుకుతున్నారు. అమిత్ షా కాళ్లను రామచందర్‌రావు మొక్కుతున్నారు. ఆయన ఏమన్నా దేవుడా కాళ్లు మొక్కటానికి' అంటూ ఫైర్ అయ్యారు.మేడ్లో ఫిర్యాదు కూడా చేశారన్నారు. మూడేళ్లనారని మండిపడ్డారు. వరద వచ్చి మొత్తం రోపణలు గుప్పించారు. రూ.400 కోట్లతో పూర్తయ్యే మేడిగడ్డ రిపేర్ల కోసం.. రూ.4 వేల కోట్లు ఖర్చు చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. మూడేళ్లలో 4.70 లక్షల పెన్షన్లు తొలగించారన్నారు. ఇప్పుడు కొత్తగా 4.65 లక్షల పెన్షన్లు ఇస్తున్నారని.. కొత్త పెన్షన్లపై కాంగ్రెస్‌వి డ్రామాలు అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

సంపాదకీయం

చైనా ఆధిపత్యంపై క్వాడ్ ఆందోళన

● ఇండో-పసిఫిక్‌లో వ్యూహాత్మక సమతుల్యతకు ప్రాధాన్యం.. పరస్పర సహకారమే కీలకం



ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థల్లో చైనా తన ప్రభావాన్ని విస్తరిస్తున్న నేపథ్యంలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాలతో కూడిన క్వాడ్ కూటమి ఆందోళన చెందుతోంది. వాణిజ్యం, సాంకేతిక రంగం, సముద్ర మార్గాలు, కీలక ఖనిజాలు, సరఫరా వ్యవస్థలపై చైనా పెంచుకుంటున్న ఆధిపత్యం ఇతర దేశాలకు సవాలుగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛ, భద్రత, స్థిరత్వాన్ని కాపాడటం క్వాడ్ దేశాల ప్రధాన లక్ష్యంగా మారింది.చైనా ఆర్థిక బలం, సైనిక సామర్థ్యం, సాంకేతిక పురోగతితో అంతర్జాతీయ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా సముద్ర వాణిజ్య మార్గాలపై ప్రభావం పెంచుకోవడం, అరుదైన ఖనిజాల సరఫరాపై నియంత్రణ, సాంకేతిక రంగాల్లో ఆధిపత్యం సాధించడం వంటి అంశాలు ప్రపంచ దేశాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక్క దేశంపై అధికంగా ఆధారపడే పరిస్థితులు ఏర్పడితే ఆర్థిక, వ్యూహాత్మక పరంగా ఇతర దేశాలకు ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. అందుకే ప్రత్యామ్నాయ సరఫరా వ్యవస్థల ఏర్పాటుపై క్వాడ్ దేశాలు దృష్టి సారిస్తున్నాయి.భారత్‌కు ఈ పరిణామాలు అత్యంత కీలకమైనవి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో సముద్ర భద్రత, వాణిజ్య ప్రయోజనాలు, సరిహద్దు భద్రత వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. క్వాడ్ భాగస్వామ్యం ద్వారా భారత్ తన వ్యూహాత్మక సంబంధాలను విస్తరించుకోవడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, రక్షణ రంగం, పెట్టుబడులు, కీలక వనరుల సరఫరాలో సహకారాన్ని పెంపొందించుకోవచ్చు. అయితే ఏ ఒక్క కూటమిపై పూర్తిగా ఆధారపడకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కొనసాగించడం కూడా భారత్‌కు అవసరం.క్వాడ్ కూటమి కేవలం చైనాను అడ్డుకోవడానికే పరిమితం కాకుండా, ప్రాంతీయ దేశాల అభివృద్ధికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలి. మౌలిక సదుపాయాల కల్పన, సముద్ర వాణిజ్య భద్రత, విపత్తుల నిర్వహణ, సాంకేతిక సహకారం, ఆరోగ్య రంగం, ఇంధన భద్రత వంటి అంశాల్లో భాగస్వామ్యం పెంచుకోవాలి. చిన్న, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక, సాంకేతిక సహకారం అందించడం ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో విశ్వసనీయతను పెంచుకోవచ్చు.అదే సమయంలో చైనాతో సంబంధాలను పూర్తిగా దెబ్బతీసుకునే విధంగా వ్యవహరించడం కూడా ప్రయోజనకరం కాదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చైనా కీలక భాగస్వామిగా ఉన్నందున పోటీతో పాటు దౌత్య సంబంధాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. ఘర్షణలు పెరిగితే వాణిజ్యం, పెట్టుబడులు, ప్రపంచ సరఫరా వ్యవస్థలు దెబ్బతినే ప్రమాదం ఉంది. అందువల్ల క్వాడ్ దేశాలు వ్యూహాత్మక అప్రమత్తతతో పాటు సంయమనం పాటించాలి.చైనా ఆధిపత్యంపై ఆందోళన వ్యక్తం చేయడం మాత్రమే కాకుండా, ఆ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా బలమైన ఆర్థిక, సాంకేతిక, వాణిజ్య వ్యవస్థలను నిర్మించుకోవడం క్వాడ్ దేశాల ముందున్న అసలు సవాలు. పరస్పర విశ్వాసం, సమన్వయం, దీర్ఘకాలిక కార్యాచరణతో ముందుకు సాగితేనే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సమతుల్యత సాధ్యమవుతుంది. కూటమి ఐక్యత, ఆచరణాత్మక నిర్ణయాలే భవిష్యత్తులో దాని ప్రభావాన్ని నిర్ణయిస్తాయి.

ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు బిర్సా ముండా

- జల్, జంగల్, జమీన్ కోసం జీవితాంతం పోరాటం.. గిరిజన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో గిరిజన వీరుల త్యాగాలు, పోరాటాలు చిరస్మరణీయమైనవి. బ్రిటిష్ పాలకుల దోపిడీ, అణచివేత, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా గిరిజన సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చి పోరాటానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు భగవాన్ బిర్సా ముండా. స్వల్ప జీవితకాలంలోనే అసాధారణమైన పోరాట పటిమను ప్రదర్శించి, గిరిజన హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం ఉద్యమించిన ఆయన చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. నవంబర్ 15న ఆయన జయంతిని జనజాతీయ గౌరవ దివస్‌గా నిర్వహించడం గిరిజన వీరుల త్యాగాలను స్మరించుకోవడానికి గొప్ప అవకాశం.1875 నవంబర్ 15న ప్రస్తుత జార్ఖండ్ రాష్ట్రంలోని ఉలిహాతు గ్రామంలో బిర్సా ముండా జన్మించారు. చిన్నతనం నుంచే గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరగా గమనించారు. అడవులపై ఆధారపడి జీవించే గిరిజనుల సంప్రదాయ హక్కులను బ్రిటిష్ పాలకులు, స్థానిక భూస్వాములు, వడ్డీ వ్యాపారులు కాలరాస్తున్న పరిస్థితులు ఆయనను కలచివేశాయి. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూముల నుంచి గిరిజనులను వెళ్లగొట్టడం, అడవులపై ఆంక్షలు విధించడం, వెట్టిచాకిరీ చేయించడం వంటి దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ఆయన గళమెత్తారు. గిరిజనుల జీవనాధారమైన భూమి, అడవి, నీటి వనరులను కాపాడుకోవడమే తన జీవిత లక్ష్యంగా చేసుకున్నారు.బిర్సా ముండా పోరాటం కేవలం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమం మాత్రమే కాదు. అది గిరిజన సమాజ ఉనికి, సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు జరిగిన మహత్తర పోరాటం. గిరిజన ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ ఐక్యత, సంఘటిత శక్తి ప్రాధాన్యతను వివరించారు. మూఢనమ్మకాలు, సామాజిక దురాచారాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. తమ హక్కుల కోసం తామే పోరాడాలని ప్రజల్లో ధైర్యాన్ని నింపారు. ఆయన పిలుపుతో గిరిజన ప్రాంతాల్లో కొత్త చైతన్యం వెల్లివిరిసింది.1899లో బిర్సా ముండా నాయకత్వంలో ప్రారంభమైన ఉల్గులాన్ ఉద్యమం బ్రిటిష్ పాలకులకు గట్టి సవాలుగా మారింది. ఉల్గులాన్ అంటే మహా తిరుగుబాటు. ఈ ఉద్యమం ద్వారా గిరిజనుల భూములను ఆక్రమించుకున్న దోపిడీ శక్తులకు, బ్రిటిష్ పాలనా వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం సాగించారు. గిరిజనుల సంప్రదాయ భూ హక్కులను పునరుద్ధరించాలని, అన్యాయపు పన్నులు, వెట్టిచాకిరీ విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

పిల్లల అన్నంలో పురుగులు

■ పిల్లల అన్నంలో పురుగులు
■ వంట మనిషి నిర్లక్ష్యం..! అధికారులకు పట్టదా..?
■ ఫిర్యాదు చేసినా పట్టించుకోని మండల అధికారులు
■ రాజకీయ ఒత్తిళ్లకు వేదికగా మారిన మధ్యాహ్న భోజన వివాదం
■ మండల విద్యాధికారి స్పందన శూన్యం
■ తల్లిదండ్రుల ఆవేదన ఎవరికి పట్టదా



హన్మకొండ , జోర్దార్ ప్రతినిధి
మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల దళితవాడ, జయగిరిలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం విషయంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. భోజనం సక్రమంగా వండటం లేదని, నాణ్యత సంతృప్తికరంగా లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

తల్లిదండ్రులు చెబుతున్నదేమిటి..?
వంట నిర్వాహకురాలిని పలుమార్లు భోజనం మంచిగా, పరిశుభ్రంగా, నాణ్యతతో తయారు చేయాలని కోరినా ఎటువంటి మార్పు రాలేదని తల్లిదండ్రులు చెబుతున్నారు. దీనివల్ల తమ పిల్లల ఆరోగ్యం విషయంలో తాము తీవ్ర ఆందోళన చెందుతున్నామని అంటున్నారు.ప్రస్తుత వంట నిర్వాహకురాలిపై తమకు నమ్మకం లేకపోవడంతో, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత దృష్టిలో ఉంచుకుని ఆమె స్థానంలో వేరే వ్యక్తిని నియమించాలని వారు కోరుతున్నారు.

వారం క్రితమే చెప్పినా పట్టించుకోలేదు..?
ఈ సమస్యను వారం క్రితమే మండల విద్యా శాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లినట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. అయినా ఆయన సరిగా స్పందించలేదని, పాఠశాలను సందర్శించలేదని, భోజనం నాణ్యతను పరిశీలించలేదని ఆరోపిస్తున్నారు.వారం రోజులుగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన సమస్య అలాగే కొనసాగుతుండటం అధికారి నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్తులు అంటున్నారు.

విలేకరులు అడిగితే.. కార్యాలయ వేళల్లోనే రండి..!
ఈ విషయంపై విలేకరులు మండల విద్యా శాఖ అధికారిని సంప్రదించినప్పుడు, ఆయన కార్యాలయ వేళల్లో మాత్రమే సంప్రదించాలని చెప్పినట్లు తెలుస్తోంది.పిల్లల భోజనం, ఆరోగ్యం వంటి తక్షణ సమస్యపై కూడా ఇలా మాట్లాడటం ఎంత బాధ్యతారాహిత్యమని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. సమస్య పరిష్కారం గురించి చెప్పకుండా, వేళలు చెప్పి తప్పించుకోవడం అధికారికి తగదని వారు విమర్శిస్తున్నారు.

ఫిర్యాదు చేసినా స్పందన లేదు..?
ఈ విషయంపై తల్లిదండ్రులు మండల విద్యా శాఖ అధికారికి, మండల రెవెన్యూ అధికారికి, జిల్లా విద్యా శాఖ అధికారికి వినతి పత్రం అందించినట్లు తెలుస్తోంది. అయినా ఇప్పటి వరకు పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఫిర్యాదు అందిన తరువాత పాఠశాలను సందర్శించడం, భోజనం నాణ్యతను పరిశీలించడం, వంట గదిని తనిఖీ చేయడం అధికారుల కనీస బాధ్యత. ఆ బాధ్యతను నిర్వర్తించడంలో స్థానిక అధికారులు విఫలమయ్యారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

తల్లిదండ్రుల తుది హెచ్చరిక..!
వంట నిర్వాహకురాలిని మార్చకపోతే తమ పిల్లలను ఖరీదైన పాఠశాలలకు పంపించాల్సి వస్తుందని తల్లిదండ్రులు తుది హెచ్చరిక ఇచ్చినట్లు తెలుస్తోంది. పిల్లల ఆరోగ్యం, భద్రతే తమకు ముఖ్యమని, ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలన్న ఆశను అధికారుల నిర్లక్ష్యమే దెబ్బతీస్తోందని వారు అంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం సన్నగిల్లడానికి ఇలాంటి నిర్లక్ష్యమే కారణమవుతుందని గ్రామస్తులు అంటున్నారు.

స్థానిక రాజకీయాలతో సమస్య మరింత పెరిగింది
సమస్యను పరిష్కరించడానికి బదులు, స్థానిక రాజకీయాలు ఈ విషయాన్ని మరింత రగిలిస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వంట నిర్వాహకురాలి మార్పు అనే చిన్న సమస్యను కొందరు తమ అనుకూలత కోసం వాడుకుంటున్నారని, దీనివల్ల పరిష్కారం ఆలస్యమవుతోందని గ్రామస్తులు చెబుతున్నారు.రాజకీయ ఒత్తిళ్ల వల్ల అధికారులు కూడా నిర్ణయం తీసుకోలేకపోతున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.


చివరకు బాధితులు విద్యార్థులు, ఉపాధ్యాయులే..!
ఈ వివాదంలో చివరకు నష్టపోతున్నది విద్యార్థులు, ఉపాధ్యాయులే. నాణ్యత లేని భోజనం వల్ల విద్యార్థులు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉంది. మరోవైపు ఉపాధ్యాయులు పాఠాలు చెప్పుకోవాలా, భోజన వివాదాన్ని చక్కదిద్దాలా అనే పరిస్థితిలో చిక్కుకున్నారని తెలుస్తోంది.పిల్లల చదువు, ఉపాధ్యాయుల బోధన రెండూ దెబ్బతింటున్నాయని, ఇదే పరిస్థితి కొనసాగితే పాఠశాల వాతావరణమే చెడిపోతుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా స్థాయి అధికారులు స్పందించాలి
మండల స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోవడంతో ఇప్పుడు జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా స్థాయి అధికారులు నేరుగా జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని తల్లిదండ్రులు కోరుతున్నారు.మండల అధికారులు ఫిర్యాదును ఎందుకు పట్టించుకోలేదో, ఇప్పటి వరకు ఏ చర్యలు తీసుకున్నారో జిల్లా స్థాయి అధికారులు వివరణ కోరాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాలను తక్షణమే తనిఖీ చేయించి, భోజనం నాణ్యతపై నివేదిక తెప్పించుకోవాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.జిల్లా స్థాయి నుంచి స్పష్టమైన ఆదేశాలు వస్తేనే మండల స్థాయిలో కదలిక వస్తుందని గ్రామస్తులు అంటున్నారు. అందుకే జిల్లా విద్యా శాఖ అధికారి ఈ విషయంపై వెంటనే స్పందించి, తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు పర్యవేక్షణ కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

తక్షణ చర్యలు తీసుకోవాలి
ఈ విషయాన్ని తక్షణమే పరిశీలించి, భోజనం నాణ్యతను తనిఖీ చేయాలని, వంట నిర్వాహకురాలిని మార్చి, బాధ్యత గల వ్యక్తిని నియమించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పిల్లల ఆరోగ్యం, భద్రత విషయంలో మరింత ఆలస్యం చేయకుండా అధికారులు స్పందించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సస్పెండ్ అయిన వ్యక్తికే పరీక్షల పగ్గాలు..!

■ దాచిపెట్టిన తొలగింపు.. దోచుకుంటున్న పరీక్షలు..?
■ జిల్లా విద్యా శాఖలో ఏం జరుగుతోంది..?



(రాజన్న సిరిసిల్ల, జోర్దార్ ప్రతినిధి) జిల్లా విద్యా శాఖలో నిబంధనల ఉల్లంఘనలు యథేచ్ఛగా సాగుతున్నాయన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అర్హత, నియమ నిబంధనలను పక్కనపెట్టి, ఇష్టానుసారం నియామ కాలు, బదిలీలు జరుగుతున్నాయని ఉపాధ్యాయ వర్గాలు ఆరోపిస్తున్నాయి.

గ్రామ సర్పంచ్ ఎన్నికలలో నిర్లక్ష్యం.. విధుల నుండి తొలగింపు
గత సంవత్సరం గ్రామ పెద్ద ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించారన్న కారణంతో పరీక్షల విభాగంలో పని చేస్తున్న ఒక ప్రధానోపాధ్యాయుడిని విధుల నుండి తాత్కాలికంగా తొలగించినట్లు తెలుస్తోంది. ఎన్నికల వంటి అత్యంత బాధ్యత గల విధుల్లో నిర్లక్ష్యం వహించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవడం సహజం.అయితే ఆ తొలగింపు తరువాత జరిగిన పరిణామాలే ఇప్పుడు పెద్ద వివాదంగా మారాయి.

సస్పెన్షన్ వివరాలు దాచిపెట్టి మళ్లీ అదే పదవి..?
తాత్కాలిక తొలగింపునకు గురైన వ్యక్తిని మళ్లీ అదే కార్యాలయంలో, అదే పరీక్షల విభాగంలో అధికారిగా నియమించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, తొలగింపు విషయాన్ని పై అధికారులకు, ప్రాంతీయ సంయుక్త విద్యా శాఖ అధికారి కార్యాలయానికి తెలియజేయకుండా దాచిపెట్టినట్లు తెలుస్తోంది.తొలగింపు వంటి తీవ్రమైన విషయాన్ని దాచిపెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. దీని వెనుక ఎందరు అధికారుల పాత్ర ఉందో బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో ఎందరో అర్హులైన ప్రధానోపాధ్యాయులు ఉండగా, తొలగింపు గురైన వ్యక్తినే మళ్లీ ఎందుకు నియమించారని నిలదీస్తున్నారు.

సార్వత్రిక పరీక్షలలో అక్రమ వసూళ్ల ఆరోపణలు
సార్వత్రిక పదవ తరగతి, మధ్యంతర పరీక్షల సమయంలో ఒక్కో విద్యార్థి నుండి అవసరాన్ని బట్టి ఐదు వందల నుండి పది వేల వరకు వసూలు చేస్తున్నారన్న తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. వసూలు చేసిన మొత్తంలో కొంత భాగం పై అధికారులకు చేరుతోందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.
ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలు బయటపెట్టాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.
ఉత్తర్వులు లేకుండా ఇష్టారాజ్యంగా పర్యవేక్షకుల నియామకం
ప్రతి సంవత్సరం సార్వత్రిక పరీక్షల సమయంలో కొద్దిమంది ఉపాధ్యాయులనే ఎలాంటి ఉత్తర్వులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా పర్యవేక్షకులుగా నియమిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సంపాదిత సెలవుల కోసం ఈ నియామకాలు జరుగుతున్నాయని చెబుతున్నారు.
నిబంధనల ప్రకారం అందరికీ సమాన అవకాశం ఇవ్వాల్సి ఉండగా, కొందరికే మళ్లీ మళ్లీ అవకాశం ఇవ్వడం వెనుక ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

జాతీయ ప్రతిభా ఉపకార వేతన పరీక్షలో నకలు..?
జాతీయ ప్రతిభా ఉపకార వేతన పరీక్షలలో తమ వారి కోసం నకలు కొట్టిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రతిభ ఆధారంగా జరగాల్సిన పరీక్షలో ఇలాంటి అక్రమాలు జరిగితే, నిజమైన ప్రతిభావంతులైన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని విద్యావేత్తలు అంటున్నారు.

పదవ తరగతి పరీక్షలలో పర్యవేక్షకులు, పత్రాల సంరక్షకుల మార్పు
సాధారణ పదవ తరగతి పరీక్షలలో జిల్లా విద్యా శాఖ అధికారికి తెలియకుండా పర్యవేక్షకులను, పరీక్ష పత్రాల సంరక్షకులను మార్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరీక్షల వంటి పవిత్రమైన ప్రక్రియలో పై అధికారికి తెలియకుండా మార్పులు చేయడం నిబంధనలకు స్పష్టమైన ఉల్లంఘన అని ఉపాధ్యాయులు అంటున్నారు.

ప్రభుత్వ గణన యంత్రాలలో కుమ్మారె ఆటలు..!
ప్రభుత్వ కార్యాలయంలోని గణన యంత్రాలను యథేచ్ఛగా కుమ్మారె ఆటల కోసం వాడుతున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ సొమ్ముతో కొన్న యంత్రాలలో విద్యార్థుల వివరాలు, పరీక్షల వివరాలు ఉంటాయి. వాటిని ఇలా వ్యక్తిగత అవసరాలకు వాడితే విద్యార్థుల వివరాలు పోతే ఎవరు బాధ్యులని ప్రశ్నిస్తున్నారు.

చర్యలు కొందరిపైనేనా..?
గత వారం నుండి వార్తా పత్రికల ద్వారా తప్పులను ఎత్తి చూపుతున్నా ఎలాంటి చర్యలు లేవని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో వరుస సంఘటనలు జరుగుతున్నా చర్యలు శూన్యంగా ఉండటం వెనుక అధికారుల మధ్య అవగాహన ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
నిబంధనలు పెద్దవారి కోసం కాకుండా అందరికీ ఒకేలా వర్తించాలని, ఈ వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో విగ్రహ,ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ప్రారంభం



● ప్రత్యేక పూజలు నిర్వహించిన సుబ్రహ్మణ్య మఠాధిపతి

హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజూరాబాద్ పట్టణ శివారులోని బోర్నపల్లి రోడ్డులో గల శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభ మయ్యాయి.కర్ణాటకలోని కుక్కే సుబ్రహ్మణ్య మఠాధిపతి శ్రీశ్రీశ్రీ డాక్టర్ విద్యా ప్రసన్న తీర్థ స్వామి ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు.మహోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో మండప పూజలు, మహాగణపతి హోమం, విశ్వంబర పూజ, సూక్త హోమం, కుంకుమార్చన తదితర ప్రత్యేక వైదిక క్రతువులను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. జలాధివాసం, హోమ కార్యక్రమాలతో పాటు ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు, ఆయన సతీమణి శమిత దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యా ప్రసన్న తీర్థ స్వామి భక్తులకు ఆశీర్వచనాలు అందించి, ప్రసాద వితరణ చేశారు.మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ం

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్య క్షుడు దొంత రమేష్, ప్రధాన కార్యదర్శి అంగీరక రాజేంద్రప్రసాద్, చందమల్ల బాబు దంపతులు, కోశాధికారి నరేందర్, చక్రధర్, ప్రధాన అర్చకులు పందిళ్ల భాస్కర శర్మ, డాక్టర్ విష్ణుదాస్ గోపాల్ రావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీజేపీ కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

టేకుమట్లలో అంగన్వాడీ భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే!

● చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించిన గండ్ర సత్యనారాయణ రావు



(జోర్దార్ ప్రతినిధి, టేకుమట్ల)టేకుమట్ల మండలంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఈ సందర్భంగా సుబ్బక్కపల్లి, పంగిడిపల్లి, రాఘవరెడ్డిపేట గ్రామాల్లో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాలను ప్రారంభించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. సుబ్బక్కపల్లి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు స్వయంగా అక్షరాభ్యాసం చేయించి వారి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తు నిర్మాణంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పిల్లలకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి సేవలను మెరుగైన వాతావరణంలో అందించేందుకు నూతన భవనాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. నూతన భవనాల ద్వారా చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, టేకుమట్ల మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీ లక్ష్మీబాయి స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం

● కమలాపూర్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



కమలాపూర్,జోర్దార్ ప్రతినిధి:వీరనారి ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి వేడుకలను కమలాపూర్‌లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఏబీవీపీ కమలాపూర్ కార్యదర్శి సిద్ధు మాట్లాడుతూ.. ఝాన్సీ లక్ష్మీ బాయి ధైర్యసాహసాలు, దేశభక్తి, పోరాట పటిమ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఆమె సాగించిన వీరోచిత పోరాటం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. యువత ఆమెలోని తెగువ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు నాగరాజు, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ మండలంలో చేయూత పెన్షన్లు మంజూరు

కమలాపూర్,జోర్దార్ ప్రతినిధి:హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు చొరవతో కమలాపూర్ మండలంలో వితంతువులు, వికలాంగులు, చేనేత, గీత కార్మికులకు మొత్తం 954 చేయూత పెన్షన్లు మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అర్హులైన పేదలందరికీ పెన్షన్లు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఇంకా పెన్షన్లు పొందని అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేస్తామని తెలిపారు. పెన్షన్ల మంజూరుపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



భూపాలపల్లి,జోర్దార్ ప్రతినిధి:భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో మంజూరైన చెక్కులను మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య లబ్ధిదారులకు అందజేశారు. పార్టీలకతీతంగా పేదలకు సహాయం అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు



హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:హసన్‌పర్తి మండలంలోని అనంతసాగర్ ,జయగిరి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు విక్రయించుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ధాన్యం సేకరణలో జాప్యం లేకుండా, రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. దళారులను ఆశ్రయించ కుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి పీఏసీఎస్ చైర్మన్ పింగళి వెంకటరామ నరసింహారెడ్డి,కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్, మాజీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి,

మల్లారెడ్డిపల్లి పీఏసీఎస్ చైర్మన్ కుమారస్వామి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి,66వ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్,సర్పంచ్ వెన్నెల దయాకర్,మహిళా నాయకురాలు స్వాతి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు వివో భవనాలు ఎంతో ఉపయోగకరం

● వొడితల ప్రణవ్



ఇల్లందకుంట,జోర్దార్ ప్రతినిధి:మహిళా సంఘాల సమావేశాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వివో భవనాలు ఎంతో ఉపయోగపడతాయని హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఇందిరమ్మ జయంతి సందర్భంగా గురువారం ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి, భోగంపాడు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన వివో భవనాలను కాంగ్రెస్ ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు.అనంతరం మహిళా సంఘాల నాయకురాళ్లతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తోందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, మండల నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేస్తాం



● ఎంపీపీ గొంది చంద్రయ్య,

చింతూరు,ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో:పోలవరం జిల్లా చింతూరు డివిజన్‌లోని విఆర్.పురం మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని నూతన ఎంపీపీ గొంది చంద్రయ్య, వైస్ ఎంపీపీ కారం సుందరయ్య తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్, స్టే ఎలివేషన్, ప్యాకేజీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

డిజిటల్ బోధనతో విద్యార్థులకు నాణ్యమైన విద్య

● ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధనలో వినియోగించాలి

● డీఈఓ ప్రశాంత్ రెడ్డి



వరంగల్,జోర్దార్ ప్రతినిధి:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు డిజిటల్ బోధన ఎంతో కీలకమని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి అన్నారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు గణితం,భౌతిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులకు నర్సంపేటలోని బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్)లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గది బోధనలో సమర్థవంతంగా వినియోగించడం ద్వారా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించవచ్చన్నారు.ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్, ఖాన్ అకాడమీ, ఎస్టీఈఎం ఎక్స్‌లెన్స్, శిక్ష కో పైలట్ ప్రాజెక్ట్ వంటి కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గణితం,భౌతిక శాస్త్ర అంశాలను డిజిటల్ వనరుల ద్వారా సులభంగా, ఆసక్తికరంగా బోధించాలని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న నూతన బోధనా పద్ధతులను పాఠశాలల్లో అమలు చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి బి. మహేష్ నాయక్,కోర్సు ఇన్‌చార్జి, మండల విద్యాధికారులు బిక్షపతి,నాగేశ్వరరావు, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫాంల పంపిణీ

● 180 మంది విద్యార్థులకు స్టీల్ గ్లాసులు అందజేసిన మున్సిపల్ చైర్‌పర్సన్



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజూరాబాద్ ప్రభుత్వ ఎంపీ యూపీఎస్ పాఠశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు, జయన్న ఫౌండేషన్‌కు చెందిన సరిత జయపాల్ రెడ్డితో కలిసి విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేశారు. అనంతరం విద్యార్థుల కోరిక మేరకు రాగిజావ తాగేందుకు 180 మంది విద్యార్థులకు స్టీల్ గ్లాసులను సుహాసిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాధిక, కౌన్సిలర్లు భారతి, రాజ్‌కుమార్, మహమ్మద్ ఖలీద్, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ రత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా హుజూరాబాద్‌లో ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో టౌన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మహిళా నాయకురాళ్లు, సేవాదళ్ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న వొడితల ప్రణవ్



ఇల్లందకుంట,జోర్దార్ ప్రతినిధి: ఇల్లందకుంట మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దేశానికి ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌కు సన్మానం



వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కొత్తపల్లి శ్రీధర్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ గురువారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికలు వారధిగా నిలుస్తాయని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చుక్కయ్య, వెంకట్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పంచలింగాలలో ఇందిరమ్మ ఇళ్లే నిర్మాణాలు పూర్తి దశకు



వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పంచలింగాల గ్రామ పంచాయతీ పరిధిలో మంజూరైన 13 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో శాంత బుధవారం పరిశీలించారు. ఇందులో 12 ఇళ్లు నిర్మాణం పూర్తి కావడానికి సిద్ధంగా ఉండగా, మరో ఇల్లు బేస్‌మెంట్ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. అలాగే ఇళ్ల వద్ద చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణ పనులను కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేందర్, పంచాయతీ కార్యదర్శి, ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా అన్నపూర్ణ నియామకం



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:కాంగ్రెస్ ఆదిలాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా మున్సిపల్ కౌన్సిలర్ అన్నపూర్ణ నియమితులయ్యారు. గురువారం డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ ఆమెకు నియామక పత్రం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళా విభాగాన్ని బలోపేతం చేయాలని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి గంద్రత్ సుజాత పాల్గొన్నారు.

శాంతి ఖని గనిని ప్రైవేటు వారికి ఇవ్వకుండా

సింగరేణి యాజమాన్యమే నిర్వహించాలి



- కరోనా సమయంలో గైర్హాజరై డిస్మిస్ అయిన కార్మికులకు, కండిషన్ పెట్టకుండా తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలి.
- సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టి ఎన్ టి యు సి) నాయకుల డిమాండ్.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:మందమర్రి ఏరియాలోని శాంతి ఖని గనిని ప్రైవేటు వారికి ఇవ్వకుండా, సింగరేణి యాజమాన్యమే హెచ్ డి ఎల్ యంత్రాలను ప్రవేశపెట్టి ఉత్పత్తి తీయాలని, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి,మని రామ్ సింగ్ డిమాండ్ చేశారు.

బుధవారం శాంతిఖని గని పై నిర్వహించిన ద్వార సమావేశంలో ఆయన మాట్లాడారు, గనిలో పని చేస్తున్న కార్మికులకు పనిముట్ల కొరత, బూట్లు, యూనిఫామ్, హెల్మెట్లు, గనిలో గాలి కొరత లేకుండా చూడాలని, కరోనా సమయంలో డిస్మిస్ అయిన కార్మికులకు ఎలాంటి కండిషన్స్ పెట్టకుండా తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమస్యలను పరిష్కరించాలంటూ గని మేనేజర్కు వినతిపత్రం సమర్పించారు.

అనంతరం పలువురు కార్మికులు యూనియన్ లో చేరగా వారికి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా నూతన ఫిట్ కమిటీని ఎంపిక చేసి ప్రకటించారు.శాంతి ఖని లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఫిట్ కార్యదర్శిగా గడమల్ల శంకర్, సహ కార్యదర్శిగా హరీష్, పి. శ్రావణ్, జనరల్ షిఫ్ట్ సెక్రటరీగా హరిబాబు, పి. నరేష్, ఏరిలే షిఫ్ట్ ఇంచార్జ్ ఉట్నూరు శ్రీనివాస్, బి.రిలే ఇంచార్జ్ మిట్టపల్లి సదానందం, సి రిలే ఇన్చార్జ్ పి. నాగేష్ లను నియమించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో కార్యదర్శి గద్దల నారాయణ, ఉపాధ్యక్షులు, ఓ. జీవరత్నం, టిఎన్టియుసి నాయకులు బొల్లు మల్లయ్య, పుల్లూరి పోశం, గజ్జె దుర్గయ్య, ఎండి అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తూకంలో రైతులకు అన్యాయం

మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- మారేపల్లి మల్లేష్



భూపాలపల్లి,జోర్దార్ ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం శాంతినగర్ సమీపంలోని లక్ష్మీనరసింహ రైస్ మిల్లులో ధాన్యం తూకం పేరుతో రైతులకు అన్యాయం జరుగుతోందని సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆరోపించారు. ట్రాక్టర్ ధాన్యం తూకంలో 50 నుంచి 60 కిలోల వరకు అదనంగా కోత విధిస్తున్నారని, దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే మిల్లును తనిఖీ చేసి, ఆరోపణలు నిజమైతే యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, సంఘీరాజు, గుర్రపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం



- కాంగ్రెస్ నాయకులు

మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:మండల కేంద్రంలో దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ రక్షణ, పేద ప్రజల అభ్యున్నతి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం వంటి నిర్ణయాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ఆమె ఆశయాల సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రఫీ, చాట్ల రవీందర్, పెంతల మధుకర్, తక్కళ్లపల్లి రాజు, ఏలేటి శివారెడ్డి, నడిగోటి రాము,బక్తి రెడ్డి,మంగళపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాప్రి గ్రామంలో మహిళా సంఘ

నూతన భవన ప్రారంభం



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఖాప్రి గ్రామంలో మహిళా సంఘ నూతన భవనం జైనథ్ మండల ఎంపీడీవో సుదీర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.

కార్యక్రమంలో సర్పంచ్ బాతుర్ వెంకటి, పంచాయతీ సెక్రటరీ అఫ్సర్ అహ్మద్, కార్యదర్శి, కళ్లెం లక్ష్మీ, నాగమణి, వెంకట్ రెడ్డి, రామన్న మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

రామయ్యగూడ ఆటో స్టాండ్ వద్ద

అండర్ డ్రైనేజీ పనులు



వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రామయ్యగూడ ఆటో స్టాండ్ వద్ద మురుగునీటి సమస్య పరిష్కారానికి నూతన అండర్ డ్రైనేజీ పైపులైన్ పనులు చేపట్టారు. స్పీకర్, ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ చొరవ, మున్సిపల్ వైస్‌పర్సన్ గడ్డం అనన్య సహకారంతో స్థానిక కౌన్సిలర్ శశిరేఖ మధుకర్ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. ఈ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు వేగంగా చేపడుతున్నామని, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు.

కార్యక్రమంలో కౌన్సిలర్ వినోద్ కుమార్, శ్రీకాంత్, స్థానిక నాయకులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

బాలల హక్కులు సంరక్షించబడాలి



నేటి బాలలే రేపటి పౌరులు ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం ఓ తీయని అనుభూతి ఎన్నో జ్ఞాపకాలు ఉంటాయి

ప్రతి బాలుడు బాలిక నవ్వుతూ, స్వేచ్ఛగా, సంతోషంగా జీవించాలనే గొప్ప ఆశయంతో ప్రతి సంవత్సరం నవంబర్ 20న ప్రపంచ బాలల హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి 1989 నవంబర్ 20న బాలల హక్కులపై ప్రత్యేక ఒప్పందాన్ని ఆమోదించింది. ఈ రోజు బాలల సంక్షేమం, అభివృద్ధి, రక్షణపై ప్రపంచానికి గుర్తు చేస్తుంది.

బాల్యం అనేది ప్రతి మనిషి జీవితంలో ఎంతో విలువైన దశ. పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, పౌష్టికాహారం, ఆటపాటలు, స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తం చేసే అవకాశం కల్పించాలి. కులం, మతం, భాష, పేదరికం వంటి కారణాలతో ఏ చిన్నారికీ అన్యాయం జరగకూడదు

బాలలే దేశ భవిష్యత్తు. వారికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, పౌష్టికాహారం, ఆటపాటలు, భావప్రకటన స్వేచ్ఛ, సురక్షిత వాతావరణం కల్పించడం సమాజ బాధ్యత. పేదరికం, వివక్ష, బాల కార్మికత్వం, బాల్యవివాహాలు వంటి సమస్యలు బాలల ఎదుగుదలకు అడ్డంకులుగా మారకూడదు. ప్రతి బిడ్డకు సమాన హక్కులు అందాలి

బాలల హక్కులు కాపాడుదాం వారిని స్వేచ్ఛగా ఉంచుదాం

నవంబర్ 20 ప్రపంచ బాలల హక్కుల దినం సందర్భంగా

కామిడి సతీష్ రెడ్డి
భూపాల్ పల్లి జిల్లా

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో

పేర్లు నమోదు చేసుకోండి

- కలెక్టర్



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం'లో 18 నుంచి 59 ఏళ్ల వయసు గల వారందరూ పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాలకు రేషన్ కార్డు, ఆధార్, మొబైల్ నంబర్తో హాజరై వివరాలు నమోదు చేయిస్తే రూ.5 లక్షల బీమా రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. బేలా మండలం చాందప్ల్లిలో ఆయన మాట్లాడారు. ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, డీహెచ్ఎస్వో దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

- కలెక్టర్



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లాను బాల్య వివాహాలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' 100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

రేషన్ షాపుల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి

- అధికారుల పేర్లు,ఫోన్ నంబర్ల సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలి



వరంగల్,జోర్దార్ ప్రతినిధి:వరంగల్,నర్సంపేట డివిజన్ల పరిధిలోని రేషన్ షాపుల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టి పేద లబ్ధిదారులకు న్యాయం చేయాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాలకుర్తి విజయ్ కుమార్ కోరారు.ఈ మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారి డి. కిష్టయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రేషన్ డీలర్లు బియ్యం తూకంలో తేడాలు చూపుతూ లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో బియ్యం పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రతి రేషన్ షాపులో జిల్లా, మండల స్థాయి అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లతో కూడిన సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని, అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉద్యోగులకు టీఎన్జీఓ

ఎల్లవేళలా అండగా ఉంటుంది



- జయశంకర్ భూపాలపల్లి టిఎన్జీఓ అధ్యక్షులు బూరుగు రవికుమార్

(భూపాలపల్లి జోర్దార్ ప్రతినిధి)ఉద్యోగులకు ఎల్లవేళలా అండుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేసే సంఘం టిఎన్జీఓ సంఘం అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరుగు రవికుమార్ అన్నారు. గురువారం రోజున జిల్లా ఆటవి శాఖ కార్యాలయములో అటవీ శాఖ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు సలీమ్ రాజ్పి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టిఎన్జీఓ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిగా TNGOs జిల్లా అధ్యకలు శ్రీ బూరుగు రవికుమార్ గారు మరియు కార్యదర్శి ఏ దశరథ రామారావు హాజరై ప్రసంగించారు. అటవీశాఖ ఉద్యోగుల యొక్క సమస్యలను తెలుసుకుని వారి యొక్క సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులతో మరియు TNGOs కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ అన్న గారి ప్రధాన కార్యదర్శి ముజీబ్ అన్న గారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని రవికుమార్ హామీ ఇవ్వడం జరిగినది.

సమావేశం అనంతరం మెంబర్షిప్ యొక్క ఆవశ్యకతను గురించి తెలియజేసి అటవీ శాఖ ఉద్యోగుల అందరికి మెంబర్షిప్ ఇవ్వడం జరిగినది.

ఇట్టి కార్యక్రమం లో అటవీ శాఖ ఉద్యోగులు ఎం కొమురయ్య, శ్రీనివాసరావు, ఎంఏ భారీ శశికళ స్వాతి శైలజ ఇక్బాల్ రాజమణి, కరుణ రాహుల్, రామ్ నాయక్, కవిత ఎండి మౌలానా తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

కాళోజీ కళాక్షేత్రానికి కుడా కార్యాలయం తరలింపు



- ఏర్పాట్లను పరిశీలించిన చైర్‌పర్సన్, కలెక్టర్

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయాన్ని బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం రెండో,మూడో అంతస్తుల్లోకి తరలించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్,కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను సందర్శించి, విభాగాల వారీగా చేపట్టిన ఏర్పాట్లు, సిబ్బంది విధుల నిర్వహణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కార్యాలయ నిర్వహణకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించారు. ఇకపై కుడా అధికారులు కాళోజీ కళాక్షేత్రంలోని నూతన కార్యాలయం నుంచే విధులు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మర్పల్లి మండలంలోని తిమ్మాపూర్, రావులపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని, అర్హులైన పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. పేదలకు ఆత్మగౌరవంతో కూడిన జీవనం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టేకుమట్లలో బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

● కేటీఆర్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో 40 మంది చేరిక

(జోర్దార్ ప్రతినిధి, టేకుమట్ల)టేకుమట్ల మండలంలో బీఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణారెడ్డి నాయకత్వంలో ఈ చేరికలు జరిగాయి. మాజీ ఎస్సారెస్పీ చైర్మన్ ఆకుల రవీందర్, అంకుశాపూర్ మాజీ సర్పంచ్ పండుగ శ్రీనివాస్ తమ అనుచరులతో కలిసి సుమారు 40 మంది కాంగ్రెస్ కార్యకర్తలతో గులాబీ గూటికి చేరారు. కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆ



ర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా ఆసరా పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పటికీ ఆ హామీని నెరవేర్చలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను బీఆర్ఎస్ నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతారని పేర్కొన్నారు.

రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు రాజకీయంగా గట్టి ఎదురుదెబ్బ తప్పదని, తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని ఆదరిస్తారని, తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సట్ల రవిగౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, బండెల నరేష్, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, పోతనవేని ఐలయ్య, మారం లింగారెడ్డి, బిల్లకంటి ఉమేందర్ రావు, గువ్వాడి లక్ష్మణ్, గజ్జి రమేష్, చిట్యాల దొడ్ల కోటేశ్వర్, అనవేన రమేష్, చెలకాని రాకేష్, నాసవేణి కుమార్, శాస్త్రోల రాజు, ఆకునూరి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్లలో బాలల పరిరక్షణ, బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు



● మహిళా సంఘాల నాయకులకు బాలల హక్కులు, భద్రతపై అవగాహన

టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:టేకుమట్ల మండల మహిళా సమైక్య కార్యాలయంలో షేర్ ఎన్జీవో--జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో వంద రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామ మహిళా అధ్యక్షులకు బాలల పరిరక్షణ, భద్రత, బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల సోషల్ మొబిలైజర్ బోయిని శ్రీజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీఎం మంజుల, మండల అధ్యక్షురాలు దువ్వాడ రజిత, సీసీ ఉమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బోయిని శ్రీజ మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడటం, వారికి రక్షణ కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను గ్రామస్థులకు వివరించడంతో పాటు వాటి నిర్మూలనకు మహిళా సంఘాల నాయకులు చొరవ తీసుకోవాలని కోరారు. బాలల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల సమైక్య కార్యదర్శి సంధ్య, కోశాధికారి రాణి, అకౌంటెంట్ స్వాతి, మండలంలోని 25 గ్రామాల మహిళా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం కోసం మధ్యాహ్న భోజన కార్మికుల పోరుబాట!

● రూ.17 వేల వేతనం చెల్లించాలి.. వంట సరుకులు ప్రభుత్వమే ఇవ్వాలి

● 24 ఏళ్లుగా శ్రమిస్తున్నా రూ.3 వేలకే పరిమితం.. ఈ నెల 21న జిల్లా కలెక్టరేట్ ముట్టడికి పిలుపు

రామగిరిజోర్దార్ ప్రతినిధి:ఏళ్ల తరబడి విద్యార్థులకు వంట చేసి అన్నం పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు, గౌరవ వేతనం దక్కడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస వేతనం రూ.17 వేలు చెల్లించాలని, వంటకు అవసరమైన నిత్యావసర సరుకులు, గ్యాస్, కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రామగిరి మండల మధ్యాహ్న భోజన కార్మికులు విద్యా వనరుల కేంద్రంలో వినతిపత్రం అందజేశారు.మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 21న జిల్లాలోని 14 మండలాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేసి కలెక్టరేట్ ముట్టడి



చేపట్టనున్నట్లు వారు ప్రకటించారు. ఈ నిరసనలో భాగంగా రామగిరి మండల కార్మికులు గురువారం విద్యా వనరుల కేంద్రంలో అధికారులకు వినతిపత్రం అందించారు.మండల అధ్యక్షురాలు బొల్లాపల్లి రజిత మాట్లాడుతూ.. సుమారు 24 ఏళ్లుగా పనిభారం పెరుగుతున్నా కార్మికులకు నెలకు కేవలం రూ.3 వేల గౌరవ వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అల్పాహారం, మధ్యాహ్న భోజనం తయారీ, వడ్డింపు బాధ్యతలను అదనంగా అప్పగిస్తున్నప్పటికీ దానికి తగిన పారితోషకం ఇవ్వడం లేదని విమర్శించారు.హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం కనీస వేతనం రూ.17 వేలు చెల్లించాలని, వంటకు అవసరమైన గ్యాస్, కోడిగుడ్లు తదితర నిత్యావసర సరుకులను ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, బొల్లపల్లి లక్ష్మి, స్వరూప, భాగ్యలక్ష్మి, విమల, వసంత, లక్ష్మి, విజయలక్ష్మి, అనిత తదితర మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

రత్నాపూర్‌లో భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి మారు కొలుపు



● బోనాలు, దప్ప చప్పళ్లతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి..

రామగిరి జోర్దార్ ప్రతినిధి:రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ దేవత పోచమ్మ తల్లి మారు కొలుపు ఉత్సవం గురువారం గ్రామంలో వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించుకున్నారు.ఈ నెల 11, 12 తేదీల్లో పోచమ్మ తల్లి కొలుపులు నిర్వహించిన అనంతరం గ్రామ ఆచారం ప్రకారం మారు కొలుపు వేడుక జరిపారు. ఉత్సవాన్ని పురస్కరించుకుని పోచమ్మ తల్లి ఆలయంతో పాటు బొడ్రాయి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికను బంతిపూల తోరణాలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారికి వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో తలపై బోనాలు ఎత్తుకుని దప్పు చప్పుళ్లు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా బొడ్రాయి వద్దకు చేరుకున్నారు.

పోచమ్మ తల్లికి బోనాలు, పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.గ్రామ ప్రధాన జాతర అనంతరం సంప్రదాయ బద్ధంగా నిర్వహించే మారు కొలుపు వేడుకలో గ్రామస్థులంతా ఐక్యంగా పాల్గొనడం పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ ఆచారాలు, భక్తి సంప్రదాయాలను కొనసాగిస్తూ పోచమ్మ తల్లి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు కండే గట్టయ్య, కనవేణ సదానందం, కొండు అంజన్న, సందేవేన కుమార్, బొంగురాల రవి, భోగే ప్రకాష్, భోగే సతీష్, ధర్మపుల సంజీవ్, సోమరపు కనకయ్య, బాద్రాపు రంగయ్య, ముడుసు నర్సయ్య, తుల శ్రీనివాస్ రావు, కలికోట జనార్దన్, కలికోట భూమయ్య, జక్కుల రాజయ్య, ధర్మపుల భూమయ్య, బూత్కూరి శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సాయంత్రపు కోర్టుల ఏర్పాటును విరమించుకోవాలి



● ఆల్ ఇండియా న్యాయవాదుల సంఘం సభ్యులు కొయ్యల ఏమాజి.

మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:పెండింగ్ కేసుల పరిష్కారం కోసమని సాయంత్రపు కోర్టుల ఏర్పాటును రద్దు చేయాలని, ఆలిండియా న్యాయవాదుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు , సీనియర్ న్యాయవాది కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. బుధవారం మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడారు, సాయంత్రం కోర్టుల ఏర్పాటు యోచనను విరమించుకోవాలని, ఆ కోర్టుల్లో విశ్రాంత న్యాయమూర్తులను నియమించడం శోచనీయమని అన్నారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, బీహార్, డిల్లీ రాష్ట్రాల్లో ప్రారంభించనున్నారని, అనంతరం దేశ వ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. వీటి ఏర్పాటుతో పెండింగ్ కేసుల పరిష్కారం కావనీ, పైగా కొత్త సమస్యలు పుట్టుకొస్తాయని అన్నారు.

ప్రస్తుతం ఉన్న కోర్టుల్లో సరిపడా న్యాయమూర్తులు లేరని, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని,



సాయంత్రం కోర్టుల స్థానంలో కొత్త కోర్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి కోర్టులు ఏర్పాటు చేస్తే న్యాయవాదులు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, వీటి ఏర్పాటును న్యాయవాదులు అందరూ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం న్యాయవాదులు ఏమాజీ, కిరణ్ కుమార్, వెంకటేశ్వరాచారి, లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించగా ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఏఐ ఎల్ యు) కోర్టు కమిటీనీ ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా నగరు రవీందర్, సలహాదారునిగా కిరణ్ కుమార్, అధ్యక్షులుగా టి. రవి కుమార్, ప్రధాన కార్యదర్శిగా షారుక్ రూమాన్,ఉపాధ్యక్షులుగా వేల్పుల సత్యం, సత్యగౌడ్, సహాయ కార్యదర్శులుగా రెంక సురేందర్, తాజుద్దీన్, కోశాధికారిగా బనావత్ సంతోష్, కమి టీ సభ్యులుగా సదాశివ్, లక్ష్మణ్, గణేష్, శివ శంకర్, సునీల్,మహిళా కన్వీనర్ గా జి.పద్మ కో కన్వీనర్లు గా వినీత, సజని, కమిటీ సభ్యులుగా మౌనిక, కల్పన , ఎన్నికైనట్టు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కిరణ్ కుమార్, సురేందర్, నటాష్ , వెంకటేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు లేని బడులే మన లక్ష్యం

● రాష్ట్రస్థాయి శిక్షణలో పాల్గొన్న అట్ల శ్రీనివాస్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు వల్లంపట్ల చంద్రమౌళి

(వీణవంక జోర్దార్ ప్రతినిధి)విద్యార్థులను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి, పాఠశాలలను మాదక ద్రవ్య రహిత విద్యాలయాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వీణవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లంపట్ల చంద్రమౌళి అన్నారు.హైదరాబాద్‌లో ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి 'ప్రహరి యువ సురక్ష' శిక్షణ కార్యక్రమంలో వీణవంక పాఠశాల ప్రత్యేక విద్యా సహాయకుడు అట్ల శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వనరుల ఉపాధ్యాయుడిగా పాల్గొన్నారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, నివారణ చర్యలు, మాదకద్రవ్య రహిత పాఠశాలల ఏర్పాటుపై శిక్షణ పొందారు.ఈ సందర్భంగా రాష్ట్ర సమగ్ర శిక్ష



ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఈ. నవీన్ నికోలస్ జారీ చేసిన అభినందన పత్రాన్ని ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించి, బడులను మాదకద్రవ్య రహిత విద్యాలయాలుగా మార్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో ఘనంగా

ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలు



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:
మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలను, బుధవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి, ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ, ఇందిరా గాంధీ దేశ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, ఆమె దేశ ప్రజల కోసం చేసిన సేవలను స్మరించుకోవడం మన ధర్మ మని, చివరకు ఆమె ప్రాణాలనే త్యాగం చేసిన వీర వనితని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు,

మాజీ చైర్మన్ మత్తమారి సూరి బాబు, టిపిసిసి సభ్యులు చిలుముల శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు తదితరులు హాజరయ్యారు.

ఎంజీఎం ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



వరంగల్ ,జోర్దార్ ప్రతినిధి:వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలోని వివిధ వైద్య విభాగాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, పారిశుధ్యం, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

నవజాత శిశు సంరక్షణ విభాగం (ఎస్ఎన్ఓయూ), అసంక్రమిత వ్యాధుల వార్డు, వృద్ధుల సంరక్షణ విభాగం, పోషకాహార పునరావాస కేంద్రం, జిల్లా ప్రారంభ జోక్య కేంద్రాలను సందర్శించి చికిత్స పొందుతున్న రోగుల వివరాలు, వైద్య రికార్డులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. రోగులను నేరుగా పలకరించి వైద్య సేవలు, మందులు, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు.

ఆసుపత్రి వార్డులు, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, బెడ్‌షీట్లను క్రమం తప్పకుండా మార్చాలని, వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందికి సూచించారు. అలాగే భద్రతా సిబ్బంది విధుల నిర్వహణలో నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేస్తూ అప్రమత్తంగా ఉండాలని, రోగులు, వారి సహాయకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజారెడ్డి,ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ చోరీ కేసును ఛేదించిన వీణవంక పోలీసులు

● పోలీసులను అభినందించిన ఏసిపి మాధవి

(వీణవంక జోర్దార్ ప్రతినిధి)చల్లూరు గ్రామంలో జరిగిన ట్రాక్టర్ చోరీ ఘటనపై వీణవంక పోలీసులు తక్షణమే స్పందించారు. గ్రామానికి చెందిన చుక్క ప్రశాంత్ ఇంటి ముందు పార్కింగ్ చేసిన స్వరాజ్ ట్రాక్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును వేగవంతం చేసి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.

పోలీసులు చాకచక్యంగా దర్యాప్తు చేసి మానకొండూర్ మండలానికి చెందిన గడ్డం వెంకటేష్ (27), తండ్రి లక్ష్మయ్యను నిందితుడిగా గుర్తించి పట్టుకున్నారు. అతడి నుంచి చోరీకి గురైన స్వరాజ్ ట్రాక్టర్ (టిఎస్ 18 8456), ట్రాలీ (ఏపి 01 వై 2564)ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.95 వేలు.

ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి, తక్కువ



సమయంలోనే కేసు ను ఛేదించి చోరీకి గురైన వాహనాలను స్వాధీనం చేసుకున్న వీణవంక పోలీసులను జమ్మికుంట రూరల్ సీఐ, హుజూరాబాద్ ఏసీపీ వి. మాధవి అభినందించారు.

పదోన్నతి పొందిన గని మేనేజర్లకు ఓసీపీ-1లో ఘన వీడ్కోలు





● చిప్ప జనార్ధన్, బైరి రమేష్‌ల సేవలకు కార్మిక సంఘాల ప్రశంసలు.. పూలమాలలు, శాలువాలతో సత్కారం

రామగిరి జోర్దార్ ప్రతినిధి:సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1లో పనిచేస్తూ గని మేనేజర్లుగా పదోన్నతి పొంది బదిలీ అవుతున్న చిప్ప జనార్ధన్, బైరి రమేష్‌లకు గురువారం అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపులో వారు అందించిన సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు.ఓసీపీ-1లో బ్లాస్టింగ్ ఇన్‌చార్జిగా పనిచేసిన చిప్ప జనార్ధన్ ఆర్జీ-1 ఏరియా జీడీకే 2, 2ఏ ఉ 5 ఓసీ గని మేనేజర్‌గా, ప్రొడక్షన్ ఇన్‌చార్జిగా పనిచేసిన బైరి రమేష్ భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసీ-3 గని మేనేజర్‌గా పదోన్నతి పొందారు. మొదటి షిఫ్ట్ ప్రారంభ సమయంలో ఆపరేషన్ సైట్ కార్యాలయం వద్ద వారికి సన్మానం నిర్వహించారు.ఇద్దరు అధికారులు గని ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, కార్మికులు, ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ ఆపద సమయాల్లో అండగా నిలిచారని నాయకులు గుర్తుచేశారు. విధి నిర్వహణలో వారి అంకితభావం, సహకారం ప్రశంసనీయమని పేర్కొంటూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పూలమాలలు, శాలువాలు, కండువాలు, జ్ఞాపికలు, స్వీట్లు, డ్రై ఫ్రూట్స్ అందించి సత్కరించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో చేనేత కండువాలు, మార్కండేయ స్వామి చిత్రపటం, సింగరేణి చిహ్నంతో కూడిన ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, టీబీజీకేఎస్, హెచ్ఎంఎస్ నాయకులు, వివిధ విభాగాల ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, సర్వే, భద్రత, బ్లాస్టింగ్, డ్రిల్లింగ్, ఈపీ ఆపరేటర్లు, హెడ్ ఓవర్‌మెన్లు, జనరల్ అసిస్టెంట్లు, ప్రైవేట్ డ్రైవర్లు, ట్రిప్‌మెన్లు, పర్యవేక్షకులు, పద్మశాలి ఉద్యోగ సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ వైద్య సేవలకు
డబ్ల్యూహెచ్ఓ ప్రశంసల జల్లు!

● డిజిటల్ వైద్య విధానాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధుల అధ్యయనం

● ఎన్‌సీడీ నియంత్రణ, బీపీ పరీక్షలు, డయాగ్నొస్టిక్ హబ్ పనితీరుపై ప్రత్యేక పరిశీలన

● తెలంగాణ వైద్య విధానాలను తమ దేశాల్లోనూ అమలు చేస్తామన్న ప్రతినిధులు

హైదరాబాద్, జోర్దార్ హెల్త్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రంలో ప్రజారోగ్య పరిరక్షణ కోసం అమలు చేస్తున్న వైద్య విధానాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో అందిస్తున్న వైద్య సేవలు, అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, డిజిటల్ వైద్య సాంకేతికత వినియోగాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రతినిధుల బృందాలు ప్రశంసించాయి. తెలంగాణలో అమలవుతున్న ఆరోగ్య విధానాలను తమ దేశాల్లోనూ అనుసరించే అంశాన్ని పరిశీలిస్తామని వెల్లడించాయి.ఈ నెల 16 నుంచి 20 వరకు తెలంగాణలో పర్యటిస్తున్న డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధులు గురువారం సిద్ధిపేట జిల్లాలోని కుకునూర్‌పల్లి, ములుగు, మార్పడగ, రాయవరం గ్రామాల్లోని ఆరోగ్య కేంద్రాలతో పాటు హైదరాబాద్‌లోని అల్వాల్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. పది మంది సభ్యులతో కూడిన బృందాలు క్షేత్రస్థాయిలో వైద్య సేవలను పరిశీలించి, వైద్య సిబ్బందితో మాట్లాడి వివరాలు సేకరించాయి.

డిజిటల్ వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి

హైపర్‌టెన్షన్‌తో పాటు ఇతర అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రతినిధులు పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్న డిజిటల్ రక్తపోటు కొలిచే యంత్రాలు, తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, వాటి ఫలితాల అందజేత విధానాన్ని అధ్యయనం చేశారు.

ఎన్‌సీడీ పోర్టల్ పనితీరుపై ఆరా

ప్రజల ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేసి, వ్యాధుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన తెలంగాణ ఎన్‌సీడీ పోర్టల్ పనితీరును పరిశీలించారు. రోగుల వివరాల నమోదు, వ్యాధుల గుర్తింపు, చికిత్స, తదుపరి పర్యవేక్షణలో డిజిటల్ వ్యవస్థ ఏ విధంగా ఉపయోగపడుతోందో తెలుసుకున్నారు.

ఇతర దేశాల్లోనూ అమలుకు ఆసక్తి

తెలంగాణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు అనుసరిస్తున్న విధానాలు సమర్థవంతంగా ఉన్నాయని డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. డిజిటల్ సాంకేతికతను ప్రజారోగ్య సేవలకు అనుసంధానించిన తీరు అభినందనీయమని పేర్కొన్నారు. ఇక్కడ అమలవుతున్న విధానాలను తమ దేశాల్లోనూ అనుసరించేలా సంబంధిత అధికారులతో చర్చిస్తామని తెలిపారు.ఈ పర్యటనలో రాష్ట్ర ఎన్‌సీడీ స్టేట్ నోడల్ అధికారి డాక్టర్ కరుణశ్రీ, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ ప్రవణ్ కుమార్, డాక్టర్ అబ్దుల్ వస్సే, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కార్తీక్, డాక్టర్ తేజశ్విని తదితర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

గుర్రంకొండ ఎంపీపీగా
నాయిని జగదీష్ ప్రమాణ స్వీకారం



అన్నమయ్య,జోర్దార్ ప్రతినిధి:గుర్రంకొండ మండల ప్రజా పరిషత్ నూతన అధ్యక్షుడిగా నాయిని జగదీష్, ఉపాధ్యక్షురాలిగా తుమ్మలగుంది రమణమ్మ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గాన్ని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల సమస్యలను గుర్తించి, అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

ప్రభుత్వ పరంగా తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. నూతన ఎంపీపీ, వైస్ ఎంపీపీ మాట్లాడుతూ తమ పై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే, ఎంపీటీసీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు,నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై
ప్రజలకు పోలీసుల అవగాహన

● అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయొద్దు

● ఓటీపీ ఎవరికీ చెప్పొద్దు

● ఎస్సై సురేష్

మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు వచ్చే గుర్తుతెలియని మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు. బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి ఓటీపీ అడిగినా ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని తెలిపారు. వ్యక్తిగత బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, కానిస్టేబుల్ అరుణ్, హోంగార్డు రవి తదితరులు పాల్గొన్నారు.



కొత్త సెలవు నిబంధనలు ఉపసంహరించండి



● జిల్లా కలెక్టర్ కు ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక వినతి

హనుమకొండ జోర్దార్ ప్రతినిధి:ఉపాధ్యాయులకు సంబంధించిన ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ 95 శాతం వచ్చేదాకా ఎవరు సెలవు పెట్టొద్దు అని వరంగల్ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చిన సందర్భంలో వరంగల్ జిల్లాలో ఉన్న ఉపాధ్యాయ సంఘాలన్నీ ఏకమై ఆ ఉత్తర్వులను ఉపసంహరించు కోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. కష్టసుఖాలు, అనారోగ్యము అవసరమున్న , ఉపాధ్యాయులు సెలవు కోసం అడిషనల్ కలెక్టర్ దగ్గరికి రావడం చాలా ఇబ్బందికరముగా ఉంటుంది.కాబట్టి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు లీవ్ శాంక్షన్ చేసే అధికారం ప్రస్తుతం ఉన్న విధానంనే కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాలు వరంగల్ జిల్లా కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో కోరారు.

బెజ్జూర్-హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభం!

● మూడు మండలాల ప్రజలకు, మహారాష్ట్ర వాసులకు అందుబాటులోకి వచ్చిన కొత్త రవాణా సౌకర్యం.

● బెజ్జూర్ నుంచి హైదరాబాద్‌కు సాయంత్రం 7:30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు చేరుకోనుంది.

● తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ నుంచి రాత్రి 8 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6 గంటలకు బెజ్జూర్ చేరుకోనుంది.

● చింతలమానేపల్లి, పెంచికల్పేట్ మండలాల ప్రజలు హైదరాబాద్ వెళ్లాలంటే ఇప్పటివరకు కౌటాల లేదా కాగజ్‌నగర్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది.



ఈ బస్సు సర్వీసుతో ఆ ఇబ్బందులు తగ్గనున్నాయి.

● బెజ్జూర్, చింతలమానేపల్లి, పెంచికల్పేట్ మండలాలతో పాటు సరిహద్దు మహారాష్ట్ర ప్రజలకు కూడా ఈ సర్వీసు ఎంతో ప్రయోజనకరంగా మారనుంది.

ఉద్యమకారుల హక్కుల సాధనకు మరో పోరుబాట

● ఈనెల 22న మేడారంలో చలో మేడారం మహాపాదయాత్ర

● కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి:ఎక్కడి సంజీవరెడ్డి

జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసి, సుదీర్ఘ పోరాటాలు సాగించిన ఉద్యమకారుల హక్కుల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధమవుతున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎక్కడి సంజీవరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 22న మేడారంలో నిర్వహించనున్న సమ్మక్క--సారలమ్మ చలో మేడారం మహాపాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చలో మేడారం మహాపాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు తమ కుటుంబాలను, వ్యక్తిగత జీవితాలను సైతం పక్కనపెట్టి ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అలాంటి ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన గుర్తింపు, గౌరవం కల్పించడంతో పాటు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు మేడారంలోని జంపన్న వాగు నుంచి సమ్మక్క-సారలమ్మ గద్దెల వరకు మహాపాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యమకారుల హక్కుల సాధన కోసం చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మూడేడ్ల కుమారస్వామి, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరే రమేష్ రెడ్డి, మోతే స్వామి, పాతకాల ఓదెలు, బిట్ల శ్రీనివాస్, ఇల్లందుల శ్రీనివాస్, ఎజ్జు తిరుపతి, పోచం వెంకన్న, కన్నూరి శ్రీనివాసు, గడ్డి కొమురయ్య, గడ్డి రాములు, తోడేటి జితేందర్, యమ శ్రీనివాసు, అన్నారపు వీరస్వామి, గాజ రాజయ్య, అబ్బీడి శ్రీపాల్ రెడ్డి, దాసరి తిరుపతిరెడ్డి, బండి మల్లయ్య, ఉప్పుల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శాతవాహన యూనివర్సిటీలో ఆరవ రోజుకు
చేరిన రిలే నిరాహార దీక్షలు



● విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు:బత్తుల రాజు

కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి:శాతవాహన యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి ఆరవ రోజుకు చేరుకున్నాయి. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని పీడీఎస్‌యూ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బత్తుల రాజు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీ, న్యాయ విద్య కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించి విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని యూనివర్సిటీ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఆరవ రోజుకు చేరుకున్న దీక్షలకు విద్యార్థులు, ప్రజాస్వామికవాదులు, వివిధ విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపి ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని, డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లింగంపల్లి మహేష్, ఎన్టీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్, యోగేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

కైరిగూడ ఓపెన్ కాస్ట్‌లో,ఈపి గ్రీజర్
హెల్పర్ ప్రమోషన్లను నాలుగుకు పెంచి ఇవ్వాలి




● మల్రాజు శ్రీనివాసరావు డిమాండ్.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:బెల్లంపల్లి ఏరియా కైరిగూడ ఓపెన్ కాస్ట్ లో, ఈపి గ్రీజర్, హెల్పర్ ప్రమోషన్లను నాలుగుకు పెంచి ఇవ్వాలని, బెల్లంపల్లి ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు మల్రాజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.బుధవారం కైరిగూడ ఓపెన్ కాస్ట్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు, కైరిగూడ ఓపెన్ కాస్ట్‌లో ప్రకటించిన ప్రమోషన్లను పెంచి ఇవ్వాలని, ముఖ్యంగా ఈపి గ్రీజర్, హెల్పర్ ప్రమోషన్లు గత మూడు సంవత్సరాలుగా ఇవ్వలేదని, ఈ సంవత్సరం కేవలం ఒకటే ఖాళీ చూపించి ఇవ్వడం అన్యాయమని, ఖాళీలను నాలుగుకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం పెండింగ్ లో ఉన్న పంప్ ఆపరేటర్ ప్రమోషన్ను ప్రకటించలేదని, పంప్ ఆపరేటర్ ప్రమోషన్లను సైతం పెంచి ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కైరిగూడ ఫిట్ కార్యదర్శి బొంగు వెంకటేష్, మారిన వెంకటేష్, ఓరం కిరణ్, సంపతి తిరుపతి, సంఘీ ప్రశాంత్, కాయుత స్వామి, సంజీవ్, భిక్షపతి, రాజమౌళి, చంద్రశేఖర్, రామచందర్, కుదిరి మొగిలయ్య, దుంపల బాబు, బోరియం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ
109వ జయంతి వేడుకలు



(వీణవంక జోర్దార్ ప్రతినిధి)భారత తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలను వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు.

దేశ సమైక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని, పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ స్ఫూర్తిదాయకమని నాయకులు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, సాహెబ్ హుస్సేన్, నల్ల కొండల రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ,సర్పంచులు జడల శ్రీకాంత్,దూడపాక శ్రీవేణి - రాజు, ఉప సర్పంచ్ల మ్యాక శ్రీనివాస్, మడ్డి మహేష్,డైరెక్టర్లు సునీల్, రషీద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వావినేల సత్యనారాయణ, మాజీ సర్పంచులు పంజాల సతీష్, చిన్నాల ఐలయ్య,రమేష్, మధుకర్, మేక వీరయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, గట్ట య్య, ఓరేం శ్రీనివాస్, మోటం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెర్ల కిరణ్, చొక్కా రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలను పరిశీలించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధుల బృందాలు

- తెలంగాణలో అమలవుతున్న అసంక్రమిత వ్యాధుల నియంత్రణ విధానాలు, డిజిటల్ వైద్య సేవలపై ప్రశంసలు
- డిజిటల్ రక్తపోటు కొలిచే యంత్రాలు, తెలంగాణ రోగ నిర్ధారణ కేంద్రం, వ్యాధుల పర్యవేక్షణ వ్యవస్థ పనితీరుపై అధ్యయనం

(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధుల బృందాలు తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా గురువారం సిద్దిపేట జిల్లాలోని కుకునూర్‌పల్లి, ములుగు, మార్పడగ, రాయవరం గ్రామాల్లోని ఆరోగ్య కేంద్రాలతో పాటు హైదరాబాద్‌లోని అల్వాల్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, అక్కడ అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించాయి.

ఈ నెల 16 నుంచి 20 వరకు రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు పది మంది సభ్యులతో కూడిన బృందాలుగా ఆయా ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందిస్తున్న సేవలు, అధిక రక్తపోటుతో పాటు ఇతర అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, డిజిటల్ సాంకేతికతను వైద్య సేవల్లో వినియోగిస్తున్న విధానం, అధిక రక్తపోటు నియంత్రణలో భాగంగా ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన డిజిటల్ రక్తపోటు కొలిచే యంత్రాలు, తెలంగాణ రోగ నిర్ధారణ కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య పరీక్షల సేవలు, వాటి పనితీరును ప్రతినిధులు పరిశీలించారు. ప్రజల ఆరోగ్య సమాచారాన్ని సమగ్రంగా నమోదు చేసి, పర్యవేక్షించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన అసంక్రమిత వ్యాధుల సమాచార వ్యవస్థ పనితీరు, దాని వినియోగ విధానం గురించి కూడా వివరాలు తెలుసుకున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో ప్రజలకు అందిస్తున్న సేవలు ఎంతో సమర్థవంతంగా ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు ప్రశంసించారు. తెలంగాణలో అమలవుతున్న ఈ విధానాలను తమ దేశాల్లోనూ అనుసరించేలా సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ పర్యటనలో రాష్ట్ర అసంక్రమిత వ్యాధుల విభాగం ప్రధాన అధికారి డాక్టర్ కరుణశ్రీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహాదారు డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ అబ్దుల్ వస్సే, కార్యక్రమ అధికారి డాక్టర్ కార్తీక్, డాక్టర్ తేజశ్విని తదితర ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఐఎంఏ వరంగల్ నూతన కార్యవర్గం ఘనంగా ప్రమాణ స్వీకారం



- ఐఎంఏ అధ్యక్షుడిగా ప్రవీణ్

(వరంగల్, జోర్దార్ ప్రతినిధి)ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వరంగల్ శాఖ నూతన కార్యవర్గం 2026--27 సంవత్సరానికి బాధ్యతలు స్వీకరించింది. అధ్యక్షుడిగా డా. పి. ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా డా. వి. నరేష్ కుమార్, ఆర్థిక కార్యదర్శిగా డా. ముప్పిడి దిలీప్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. 2027--28 సంవత్సరానికి అధ్యక్షుడిగా డా. టి. సనత్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ నెల 18న వరంగల్‌లోని ఐఎంఏ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు డా. వి. విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నూతన కార్యవర్గం 'టీమ్ సంకల్ప్' పేరుతో ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వనుంది. ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం తోపాటు నకిలీ వైద్య విధానాలను అరికట్టేందుకు కృషి చేయనుంది. వైద్యుల భద్రతకు పోలీసు శాఖతో సమన్వయం, వైద్యుల ఆరోగ్య పరిరక్షణకు యోగా, ఫిట్‌నెస్ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. సభ్యులు, వారి కుటుంబాల సంక్షేమానికి ఆరోగ్య బీమా సౌకర్యాలను కల్పించే అంశాన్ని పరిశీలించనుంది.

గత కార్యవర్గం ప్రారంభించిన స్వాస్థ్య ప్రాజెక్టును మరింత అభివృద్ధి చేసి, ఐఎంఏ స్థలంలో వైద్యుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఉపయోగపడే సమగ్ర ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. గత అధ్యక్షుడు డా. పి. మన్మోహన్ రాజు నేతృత్వంలోని టీమ్ వైబ్రంట్ సేవలను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డా. పి. కిషన్, అధ్యక్షుడిగా ఎన్నికైన డా. సంజీవ్ సింగ్ యాదవ్, డా. సి.హెచ్. జగన్ మోహన్ రావు, డా. ఇ. రవీందర్ రెడ్డి, డా. పి. కాళీప్రసాద్ రావు, డా. పి. విజయ్ చంద్రరెడ్డి, డా. టి.వి. శ్రీనివాస్, డా. జె. విజయ రావు, డా. పి. సుధీర్ కుమార్, డా. బి. బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యక్షులుగా డా. మానస నరహరి, డా. జి. రాజేశ్వర్ రెడ్డి, డా. బి. నరేష్, డా. తెలుగు రామకృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా డా. జె. కావ్య రావు, డా. బండి సం తోష్ కుమార్, డా. శివ సృజన్, డా. బి. పూర్ణచంద్ర బాధ్యతలు స్వీకరించారు.

దివ్యాంగుల పునరావాసానికి ప్రత్యేక భవనం

- రాష్ట్రంలోనే తొలిసారిగా నాగంపేటలో నూతన కేంద్రం ప్రారంభం
- జిల్లా కలెక్టర్ చొరవ.. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి గీత కృషితో సాకారం

(జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి)గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగులకు మెరుగైన పునరావాస సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక భవనాలను నిర్మిస్తోంది. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం నాగంపేటలో రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రత్యేక పొరుగువారి సహాయ కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మాచా గీత కృషితో ఈ భవనం అందుబాటులోకి వచ్చింది.

గతంలో ఈ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతూ దివ్యాంగులకు సేవలందించేవి. శాశ్వత భవనాలు, మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం ద్వారా ఒక్కో కేంద్రానికి రూ. 10 లక్షల చొప్పున నిధులు కేటాయించింది. ఈ నిధులతో ప్రత్యేక భవనాల నిర్మాణం చేపట్టింది. ఇందులో



భాగంగా నాగంపేటలో నిర్మించిన భవనాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, స్థానిక సర్పంచి ప్రారంభించారు.

గ్రామస్థాయిలోనే పునరావాస సేవలు

తెలంగాణ రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కేంద్రాల ద్వారా దివ్యాంగ బాలబాలికలకు భౌతిక చికిత్స, ప్రత్యేక విద్య, మేధో వైకల్యం కలిగిన పిల్లలకు అవసరమైన శిక్షణ అందించనున్నారు. దివ్యాంగుల కుటుంబాలకు అవసరమైన సలహాలు, సూచనలు, మార్గదర్శకత్వం కల్పించనున్నారు. దివ్యాంగుల్లోని సామర్థ్యాలను వెలికితీసి వారు స్వతంత్రంగా జీవించేలా ప్రోత్సహించడం ఈ కేంద్రాల ప్రధాన ఉద్దేశం.

ప్రత్యేక భవనాలు అందుబాటులోకి రావడంతో దివ్యాంగులకు ఒకేచోట మెరుగైన సేవలు పొందే అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు. స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగులకు మరింత చేరువగా సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధుల హాజరు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా ప్రాజెక్టు అధికారి (సంస్థాగత నిర్మాణ విభాగం) సమిళ్ల కరుణాకర్ రావు, మండల సహాయ ప్రాజెక్టు అధికారి కొమురయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి,

స్థానిక సర్పంచి, పంచాయతీరాజ్ శాఖ సహాయ ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీరు, పంచాయతీ కార్యదర్శి,

సంబంధిత సమన్వయకర్తలు, కేంద్ర సిబ్బంది, భౌతిక చికిత్స నిపుణులు, ప్రత్యేక విద్యా బోధకులు పాల్గొన్నారు.

అలాగే మండల సమాఖ్య అధ్యక్షురాలు సుధారాణి, గ్రామస్థాయి సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఫార్మసి కళాశాలను సందర్శించిన ఎన్నారై గోస్కొండ డాక్టర్ సంజయ్ రెడ్డి



- కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలను సందర్శించిన పూర్వ విద్యార్థి డాక్టర్ గోసుకొండ సంజయ్ రెడ్డి
- అంతర్జాతీయ స్థాయిలో ప్రిన్సిపల్ సైంటిస్ట్‌గా కొనసాగుతున్న 1983--87 బ్యాచ్ పూర్వ విద్యార్థికి ఘన సన్మానం

(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)కాకతీయ విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌కు చెందిన 1983--87 బ్యాచ్ బి.ఫార్మసీ పూర్వ విద్యార్థి, ప్రస్తుతం అమెరికాలోని కాలిఫోర్నియాలో వివాస్ కంపెనీలో ప్రిన్సిపల్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్న గోసుకొండ సంజయ్ రెడ్డి కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె. కృష్ణవేణి ఆధ్వర్యంలో అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె. కృష్ణవేణి మాట్లాడుతూ, కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలలో విద్యనభ్యసించి, ఉన్నత విద్యను అభ్యసించి, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ శాస్త్రవేత్తగా ఎదిగిన పూర్వ విద్యార్థి గోసుకొండ సంజయ్ రెడ్డి కళాశాలను సందర్శించడం ఎంతో ఆనందంగా, గర్వకారణంగా ఉందన్నారు. ఒక విద్యాసంస్థకు అక్కడ చదువుకున్న విద్యార్థులు సాధించే విజయాలే నిజమైన గుర్తింపు అని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు తమ విద్యాసంస్థతో అనుబంధాన్ని కొనసాగిస్తూ, తమ అనుభవాలను ప్రస్తుత విద్యార్థులతో పంచుకోవడం ద్వారా వారికి ఎంతో స్ఫూర్తి లభిస్తుందని తెలిపారు.

ప్రస్తుత ఫార్మసీ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా పరిశోధన, నూతన ఔషధ ఆవిష్కరణలు, ఆధునిక విశ్లేషణాత్మక పద్ధతులు, ఔషధ పరిశ్రమలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఫార్మసీ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో కొనసాగడం ప్రస్తుత విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా పూర్వ విద్యార్థుల సహకారం, మార్గదర్శకత్వం కళాశాల అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గోసుకొండ సంజయ్ రెడ్డి మాట్లాడుతూ, 1983--87 మధ్య కాకతీయ విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో బి.ఫార్మసీ విద్యను అభ్యసించిన రోజులు తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైనవని, ఆ రోజులు ఎప్పటికీ మరచిపోలేనని అన్నారు.అనంతరం ఉన్నత విద్య కోసం అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాన్సాస్‌లో ఎం.ఎస్., పీహెచ్‌డీ, పోస్ట్‌డాక్టోరల్ ఫెలోషిప్ పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం అమెరికాలోని కాలిఫోర్నియాలో వివాస్ కంపెనీలో ప్రిన్సిపల్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్నట్లు వివరించారు.తన విద్యా, పరిశోధనా ప్రస్థానంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల అందించిన విద్య, అధ్యాపకుల బోధన, మార్గదర్శకత్వం, క్రమశిక్షణ ఎంతో కీలకపాత్ర పోషించాయని గుర్తుచేసుకున్నారు. విద్యార్థి దశలో నేర్చుకున్న విషయాలు, అధ్యాపకులు అందించిన ప్రోత్సాహం తన భవిష్యత్తు ప్రయాణానికి బలమైన పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల తర్వాత తాను విద్యనభ్యసించిన కళాశాలను సందర్శించి, అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.

ప్రస్తుత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఫార్మసీ రంగంలో పరిశోధనలకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఎం.ఫార్మసీ, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యతో పాటు ఆధునిక పరిశోధనా పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, అంతర్జాతీయ పరిశోధనా ప్రమాణాలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. విజయం సాధించడానికి కష్టపడి పనిచేయడంతో పాటు పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర అభ్యాసం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు తమకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

తాను చదువుకున్న కళాశాలను సందర్శించే అవకాశం కల్పించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె. కృష్ణవేణికి, అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కళాశాల అభివృద్ధి, విద్యా ప్రమాణాలు, పరిశోధనా కార్యక్రమాలు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

అనంతరం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె. కృష్ణవేణి, ప్రొఫెసర్ సమ్మయ్య, ప్రొఫెసర్ నాగరాజు, డాక్టర్ షాహిదా తదితర అధ్యాపకులు గోసుకొండ సంజయ్ రెడ్డిని శాలువా, జ్ఞాపికతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్దిపేట సభకు జమ్మికుంట కాంగ్రెస్ శ్రేణుల భారీ తరలింపు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి భరోసా–వావిలాల గ్రామ సర్పంచ్ కొండ అర్జున్

సిద్దిపేటలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రారంభించనున్న ఇంటి ఇంటికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమానికి జమ్మికుంట మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ శ్రీ ఓడితల ప్రణవ్ బాబు గారి ఆదేశాల మేరకు, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ వీరమనేని పరశురామ్ రావు గారి ఆధ్వర్యంలో వావిలాల సర్పంచ్ కొండ అర్జున్, నాగారం సర్పంచ్ మమత ప్రదీప్, మడిపెల్లి సర్పంచ్ తిరుమల వెంకటేష్, ఉప సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు బయలుదేరారు.

ఈ సందర్భంగా వావిలాల సర్పంచ్ కొండ అర్జున్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రేషన్ కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే గొప్ప కార్యక్రమమని అన్నారు. ప్రజల సంక్షేమం, కుటుంబాల భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని సర్పంచ్ కొండ అర్జున్ తెలిపారు.

మైత్రి ఫెర్టిలిటీ సెంటర్‌కు షోకాజ్ నోటీసులు





- నిబంధనల ఉల్లంఘనపై వైద్యశాఖ ఆకస్మిక తనిఖీలు.. అల్ట్రాసౌండ్ యంత్రం సీజ్

(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)మైత్రి ఫెర్టిలిటీ సెంటర్‌లో నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు గుర్తించిన వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ఆ సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారికి అందిన ఫిర్యాదు మేరకు డీఎంహెచ్ఓ డాక్టర్ కె. ఆనంద్ ఆధ్వర్యంలో అధికారులు సెంటర్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో పలు కీలక లోపాలు వెలుగుచూశాయి. వైద్య సేవలకు సంబంధించిన ధరల వివరాలు, వైద్యుల విద్యార్హతలను సక్రమంగా ప్రదర్శించకపోవడం, సిబ్బంది వివరాల్లో వ్యత్యాసాలు, వారి అర్హతలపై అనుమానాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్టీ) చికిత్సలకు సంబంధించిన రికార్డుల నిర్వహణలోనూ లోపాలు ఉన్నట్లు నిర్ధారించారు.

అల్ట్రాసౌండ్ రికార్డుల్లో వ్యత్యాసాలు

ముఖ్యంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ రికార్డుల్లో గుర్తించిన వ్యత్యాసాలను అధికారులు తీవ్రంగా పరిగణించారు. పీసీపీఎన్‌డీటీ చట్టం ఉల్లంఘనలకు సంబంధించిన అనుమానాలు వ్యక్తం కావడంతో అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని సీజ్ చేశారు. సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు, తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి సిఫార్సు చేయనున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ కె. ఆనంద్ వెల్లడించారు.ఈ తనిఖీల్లో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ గీత ప్రసాద్, జిల్లా నిఘా అధికారి డాక్టర్ నాగరాజ్, గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణలత, వైద్యాధికారి డాక్టర్ ఇర్షాద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల..!



రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. 2027 ఫిబ్రవరి 24 నుంచి మార్చి 20 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఒక ప్రకటన చేసింది. జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలంగాణ ఇంటర్ బోర్డు తన ప్రకటనలో పేర్కొన్నది.ఫిబ్రవరి 24 నుంచి ఇంటర్ ఫస్టియర్, ఫిబ్రవరి 25 నుంచి ద్వితీయ ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు స్పష్టంచేసింది. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు జరుగుతాయి. ఫస్టియర్ సైన్స్ సబ్జెక్టులకు (కొత్త ప్యాటర్న్ ప్రకారం) ఫిబ్రవరి 11 నుంచి 18 వరకు మూడు సెషన్లలో ఈ పరీక్షలు నిర్వహిస్తారు. ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్షలు ఫస్టియర్ విద్యార్థులకు జనవరి 29న, సెకండియర్ విద్యార్థులకు జనవరి 30న నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్ (ఆదివారాల్లో సహా) ఉంటాయని వెల్లడించారు.అయితే ఇది తాత్కాలిక షెడ్యూల్ మాత్రమేనని పేర్కొన్నారు. ఒకేషనల్ విద్యార్థుల ప్రాక్టికల్స్‌కు కూడా ఇదే టైం టేబుల్ వర్తిస్తుందని, వారి పరీక్షల టైమ్ టేబుల్‌ను మాత్రం వేరేగా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

సినిమా అవకాశాల కోసం ఎన్నో ప్రయత్నాలు.



. వ్యక్తిగత జీవితంలో ఒడిదొడుకులు.. ప్రేమలో ఎదురైన చేదు అనుభవాలు.. బిగ్ బాస్ తర్వాత కెరీర్‌లో వచ్చిన మార్పులు.. ఇలా నటి ఇనయా సుల్తానా ఓ ఇంటర్వ్యూలో తన జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సినీ పరిశ్రమలో అవకాశాల కోసం తాను పడిన కష్టాలను వివరిస్తూనే, తన బ్రేకప్‌కు గల కారణాలను కూడా బయటపెట్టారు. అంతేకాదు, బిగ్ బాస్ షో తర్వాత తన పారితోషికం తగ్గిపోయిందని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంతకీ ఇనయా సుల్తానా ఏయే విషయాలను పంచుకున్నారంటే.. సినిమా ఇండస్ట్రీలో అవకాశాలు సంపాదించడం అంత సులభం కాదని ఇనయా సుల్తా నా తెలిపారు. అవకాశాల కోసం పలువురిని స్వయంగా కలవాల్సి వచ్చిందని, కొన్నిసార్లు చిన్న చిన్న పాత్రలు చేయడానికి కూడా సిద్ధపడ్డానని గుర్తుచేసుకున్నారు. ఇండస్ట్రీలో మనుషులను హ్యాండిల్ చేయగల సామర్థ్యం తనకు ఉందని, మీడియా కూడా తనకు ఎంతో కొంత అండగా నిలిచిందని చెప్పారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ గత ప్రేమ వ్యవహారంపై ఇనయా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు వస్తున్న పేరు, ఫేమ్, సినిమా అవకాశాలను మాజీ ప్రియుడు తట్టుకోలేకపోయేవాడని తెలిపారు. అతడి అసూయే తమ బ్రేకప్‌కు ప్రధాన కారణమని వెల్లడించారు.తన సోషల్ మీడియా ప్రొఫైల్‌లో గతంలో మాదిరిగా ఫొటోషూట్ చిత్రాలు కనిపించవని పేర్కొన్నారు. ప్రస్తుతం తాను చేస్తున్న సినిమా ప్రాజెక్టుల గురించి కూడా బయటకు చెప్పడం లేదని ఇనయా వెల్లడించారు. ప్రాజెక్టుల వివరాలు ముందుగానే పంచుకుంటే దిష్టి తగులుతుందనే భయం ఉందని, అందుకే సినిమాల విషయాలను గోప్యంగా ఉంచుతున్నట్లు తెలిపారు.తదుపరి ప్రాజెక్టుల వివరాలను వెల్లడిస్తాననే సంకేతాలిచ్చారు.

‘నా కోడళ్లే నా కూతుళ్లు’- అమల అక్కినేని ఎమోషనల్ కామెంట్స్!



‘మగపిల్లలే పుట్టిన ఇంట్లో, ఒక ఆడపిల్ల ఉంటే బాగుండేది’ అనే చిన్న వెలితి ప్రతి తల్లిదండ్రుల మనసులో ఎక్కడో ఒకచోట ఉంటుంది. అయితే ఆ లోటును మెట్టినింట్లో అడుగుపెట్టే కోడలు రూపంలో తీరిపోతుందని కొంతమంది మురిసిపోతుంటారు. ఇప్పుడు సరిగ్గా అదే రకమైన భావనను నటుడు అక్కినేని నాగార్జున సతీమణి, నటి అమల అనుభూతి చెందుతున్నారు. కుటుంబంలోకి కోడళ్లు రావడంతో తమ ఇంటి వాతావరణమే మారిపోయిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. నాగచైతన్య భార్య శోభిత, అఖిల్ భార్య జైనబ్?తో తనకున్న అనుబంధం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె షేర్ చేసుకున్నారునాకు ఇద్దరు కూతుళ్లు: అమల అక్కినే‘అత్తగా ఉండటం చాలా ఆనందంగా ఉంది. ఇంతకుముందు మా ఇంట్లో అందరూ మగవాళ్లే ఉండేవారు. ఇప్పుడు నాకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇంట్లో మహిళల సందడి ఉండటం చాలా బాగుంది’ అని తెలిపారు. ఇక తన పెద్ద కోడలు శోభిత గురించి మాట్లాడుతూ, ఆమె వృత్తిపరంగా సాధించిన విజయాలను ప్రశంసించారు. శోభిత ఎంతో ఆప్యాయంగా ఉంటుందని వివరించారు. అందరితో సులువుగా కలిసిపోతుందని అన్నారు. చిన్న కోడలు జైనబ్‌తో తనకు మరింత దగ్గరి అనుబంధం ఉందన్నారు. అఖిల్ ఆమెతో ప్రేమలో ఉన్నప్పుడే జైనబ్?ని కలిశానని గుర్తు చేసుకున్నారు. ఇక అప్పటి నుంచే తను ఎంతో నచ్చిందన్నారు. జైనబ్ తనతో చాలా ఆప్యాయంగా, ప్రేమగా ఉంటుందని అమల తెలిపారు. సొంత కూతురిలా తనకు అనిపిస్తుందన్నారు. ‘ఆమె తన కంటే ఎక్కువగా నా గురించే శ్రద్ధ తీసుకుంటుంది’ అని అమల అన్నారు. నాగార్జునను కూడా ఎంతో బాగా చూసుకుంటుందన్నారు. అంతేకాకుండా పండగల విషయంలోనూ జైనబ్ తమ ఇంట్లో కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చిందని వివరించారు. గతంలో పండుగలను నిరాడంబరంగా, కుటుంబ సభ్యుల మధ్యే సెలెబ్రేట్ చేసుకునేవాళ్లమని పేర్కొన్నారు. కానీ జైనబ్ వచ్చిన తర్వాత ప్రతి వేడుకనూ ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు అమల ఈ సందర్భంగా వెల్లడించారు.నాగార్జునతో లవ్?భర్త నాగార్జునతో తన ప్రేమ గురించి అక్కినేని అమల షేర్ చేసుకున్నారు. నాగార్జున మొదట తనకు పరిచయం అయినప్పుడు ‘చాలా మంచి మనిషి’గా అనిపించారని వివరించారు. ఆపై ఆ పరిచయం కాస్త గొప్ప స్నేహంగా మారిందని తెలిపారు. ఆ తర్వాత నాగార్జున ఒకరోజు అకస్మాత్తుగా తనకు లవ్? ప్రపోజ్ చేశారన్నారు. తాను కూడా అంగీకరించడంతో, కుటుంబ సభ్యులు, స్నేహితుల

ఈ వారం థియేటర్లలో 10 కొత్త సినిమాలు



దీపావళి కానుకగా రిలీజైన రామాయణ, సీన్ సినిమాలు సూపర్ హిట్ టాక్ తో రన్ అవుతున్నాయి. అయితే ఈ వారం కూడా భారీగా సినిమాలు థియేటర్లలో సందడి చేయనున్నాయి. ఇట్లు అర్జున, గోట్(+.ా:ూ.ం), భోగి, మాయ లేడీ, డార్క్ చాక్లెట్, దొంగ నా కొడుకు, చంద్రయాన్, జింగో పెన్, అ, టాల్కమ్ పౌడర్.. ఇలా దాదాపు 10 కు పైగా సినిమాలు వెండితెరపై సందడి చేయనున్నాయి. మరోవైపు ఓటీటీలోనూ పెద్ద ఎత్తున సినిమాలు స్ట్రీమింగ్ కు రాబోతున్నాయి. దసరాకు థియేటర్లలో రిలీజైన సినిమాలన్నీ ఈ వారంలోనే ఓటీటీలోకి వచ్చే అవకాశముంది. జైలర్ 2, రణబాలి స్ట్రీమింగ్ డేట్స్ సినిమాల స్ట్రీమింగ్ డేట్స్ ఖరారు కాగా క్రేజీ కల్యాణం కూడా ఈ వీకెండ్ లోనే స్ట్రీమింగ్ కు వచ్చే ఛాన్స్ ఉంది. వీటితో పాటు దాయిరా, వైబ్, పరివారిక్ మనురంజన్ లాంటి డబ్బింగ్ చిత్రాలు.. పుష్పక విమానం అనే తెలుగు సిరీస్ ఉన్నంతలో చూడాలనే ఆసక్తి కలిగిస్తున్నాయి. మరి ఈ వారంలో ఏయే సినిమా ఏయే ఓటీటీలో వస్తుందో తెలుసుకుందాం రండి.నెట్‌ఫ్లిక్స్‌ద గుడ్ లాయర్ (ఫ్రెంచ్ సినిమా) -- నవంబర్ 09ద బాడీ (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) -- నవంబర్ 11నెవర్ సరండర్ (ఇండోనేసియన్ సినిమా) -- నవంబర్ 12మిరాకిల్స్ ఆఫ్ ఈఆర్ (కొరియన్ వెబ్ సిరీస్) -- నవంబర్ 12దాయిరా (హిందీ మూవీ) -- నవంబర్ 13రణబాలి (తెలుగు సినిమా) -- నవంబర్ 13హార్ట్ ల్యాండ్ (కెనడియన్ వెబ్ సిరీస్) -- నవంబర్ 13కంక్ ఆన్ సినిమా (ఇంగ్లిష్ మాక్యుమెంటరీ) -- నవంబర్ 15అమెజాన్ ప్రైమ్ వీడియోజైలర్ 2 (తెలుగు డబ్బింగ్ సినిమా) -- నవంబర్ 12వైబ్ (హిందీ చిత్రం) -- నవంబర్ 13జియో హాట్‌స్టార్పుష్పకవిమానం (తెలుగు వెబ్ సిరీస్) -- నవంబర్ 12స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్: ఆఫ్టర్ డార్క్ (హిందీ వెబ్ సిరీస్) -- నవంబర్ 13జీ5బ్లైండ్ గేమ్ (హిందీ సినిమా) -- నవంబర్ 11
బాంద్రా (తెలుగు డబ్బింగ్ మూవీ) -- నవంబర్ 13అఫ్రాతఫ్రీ (మరాఠీ చిత్రం) -- నవంబర్ 13మిర్గయు 1.5 (బెంగాలీ) -- నవంబర్ 13

ఆ హీరో మార్కెటింగ్ ప్లాన్ అదిరిపోతుంది



ప్రస్తుత చిత్ర పరిశ్రమలోని ఆర్థిక, క్రియేటివ్ సవాళ్లపై ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన విశ్లేషణను ఓ ఇంటర్వ్యూలో వివరించారు. పెద్ద హీరోలు అధిక పారితోషికం తీసుకుంటూ, భారీ బడ్జెట్ చిత్రాలలోనే నటించాలనే ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులు వారి నుంచి అధిక అంచనాలను పెట్టుకోవడం దీనికి కారణం అన్నారు. ఉదాహరణకు, మన ఇండస్ట్రీ పెద్ద హీరోలు 127 అవర్స్ వంటి ప్రయోగాత్మక చిత్రం చేస్తే ప్రేక్షకులు రిసీవ్ చేసుకుంటారా.? అన్నది ప్రశ్నార్థకం. స్టార్‌డమ్ అంటే కేవలం నటుడి స్క్రీన్ ప్రజెన్స్ అని, కథ కంటే కాస్టింగ్ ఫ్యాక్టర్ ముఖ్యమని ఆర్జీవీ పేర్కొన్నారు.బాలీవుడ్ స్టార్ ఆమీర్ ఖాన్ అనుసరించిన వినూత్న మార్కెటింగ్ వ్యూహాన్ని వర్మ ప్రస్తావించారు. ఆమీర్ గజిని వంటి పెద్ద హిట్ తర్వాత, తారే జమీన్ పర్ వంటి చిన్న, ఆర్ట్-హౌస్ సినిమాను తక్కువ బడ్జెట్‌తో నిర్మించి, దానిని గజిని అమ్మిన ధరలో 10వ వంతుకే అమ్మేశారు. ఈ లాజిక్ ప్రకారం, తక్కువ ధరలో అమ్మి, తక్కువ వసూళ్లు వచ్చినా సినిమా విజయం సాధించినట్లు అవుతుంది, దానివల్ల పెట్టుబడిపై రాబడి పెరుగుతుంది. ఇది భారతీయ సినీ పరిశ్రమలో చాలా మంది అనుసరించని లాజిక్ అని ఆర్జీవీ అన్నారు. భారీ బడ్జెట్ కారణంగా రాధే శ్యామ్ వంటి చిత్రాలు ఆశించిన విజయం సాధించలేదని, బాహుబలి మాత్రం నటులు హిందీ ప్రేక్షకులకు తెలియకపోయినా, భారీ విజువల్స్ కారణంగా విజయం సాధించిందని ఆయన తెలిపారు. ఆర్జీవీ తన సొంత చిత్రాలైన శివ, సత్యలను ఉదాహరణగా చూపుతూ, తనకు ఆనందం కలిగించిన కథలనే తక్కువ బడ్జెట్‌తో, వాస్తవిక లొకేషన్లలో, పక్కా ప్లాన్ తో తీశానని వివరించారు.సినిమాకు ఏం అవసరమో దానికే ఖర్చు చేశానని, డబ్బు ఆదా చేయాలనే ఉద్దేశ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమలో చాలా మందికి ఆడియన్స్ టేస్ట్ గురించి తక్కువ అవగాహన ఉంటుందని, ఒక సినిమా ఎందుకు హిట్ అవుతుందో లేదా ఫ్లాప్ అవుతుందో అర్థం చేసుకోలేరని ఆర్జీవీ అన్నారు. అలాగే చిల్డ్రన్ ఆఫ్ హెవెన్ అనే ఇరానియన్ చిత్రాన్ని ఇండియాలో తార రం పం పేరుతో రీమేక్ చేసిన విధానాన్ని వివరిస్తూ, అసలు సినిమా వెనుక ఉన్న ఉద్దేశ్యం (“పిల్లల కోసం సినిమా తీయడం”) మారిపోయి, వ్యాపార లాభాల కోసం ప్రయత్నించినప్పుడు ఎలాంటి నష్టాలు సంభవిస్తాయో ఆర్జీవీ ఉదహరించారు. హానెస్టీ అలాగే మెయిన్ పాయింట్ నుంచి డైవర్ట్ అవ్వడం వల్ల చిత్రనిర్మాతలకు నష్టం వాటిల్లుతుందని ఆయన చెప్పారు. విభిన్న చిత్రాలు విజయం సాధిస్తుండటాన్ని బట్టి, ప్రేక్షకులు ఏదైనా చూస్తారని స్పష్టమవుతోందని, కాబట్టి చిత్రనిర్మాతలు తమ సొంత నమ్మకాన్ని అనుసరించడమే సరైన మార్గమని ఆర్జీవీ అన్నారు.

‘సినిమా కోసం జుట్టు కత్తిరించుకున్నా- మా అమ్మకు అది నచ్చలేదు’- సాయి పల్లవి



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, సాయిపల్లవి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘ఓ.ఎం. (ఆపరేషన్ మోల్)’. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో నటి సాయిపల్లవి ఐపీఎస్ అధికారిణి నిత్యా రెడ్డిగా అలరించనున్నారు. రాజ్‌కుమార్ పెరియసామి దీనికి డైరెక్టర్?గా వ్యవహరిస్తున్నారు. అయితే ఈ సినిమాలో రియల్? పోలీస్ అధికారిణిగా కనిపించేందుకు సాయిపల్లవి తన జుత్తు ను పొట్టిగా కత్తిరించుకున్నారట! ఆ విషయం తెలిసి తన తల్లిదండ్రులు షాక్?కు గురైనట్లు సాయిపల్లవి తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.
నా జుట్టు చూసి షాకయ్యారు: సాయిపల్లవి‘నేను జుత్తు కత్తిరించుకున్న తర్వాత మా అమ్మకు వీడియో కాల్ చేశాను. నా షార్ట్ హెయిర్ చూసి ఆమె షాకయ్యారు. వెంటనే కోపంతో కాల్ కట్ చేశారు. ఆ తరువాత మా నాన్న’విగ్ పెట్టుకున్నావా’ అని అడిగితే, నిజంగానే జుత్తు కత్తిరించుకున్నానని చెప్పాను. దీంతో ఆయన మా అమ్మకు సర్దిచెప్పడానికి కొన్ని రోజులపాటు కష్టపడాల్సి వచ్చింది. ఆ తరువాతే మళ్లీ అమ్మ నాతో మాట్లాడటం మొదలుపెట్టింది. వేరే డైరెక్టర్‌కానుంది. మొదట ఈ సినిమాకు ‘ఓం’ అనే పేరును ఖరారు చేశారు. అయితే అడిగి ఉంటే నేను షార్ట్ హెయిర్‌కు ఒప్పుకొనేదాన్ని కాదు. రాజ్‌కుమార్ అడగడం వల్లే అంగీకరించాను. ఆయన నా పాత్ర రిఫరెన్స్ కోసం ఐపీఎస్ అధికారిణి మెరిన్ జోసెఫ్ ఫొటో చూపించారు’ అని సాయిపల్లవి వివరించారు. మమ్ముట్టి మరో కీలక పాత్రలో నటిస్తున్న ‘ఓ.ఎం’ నవంబరు 20న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. మొదట ఈ సినిమాకుకానుంది. మొదట ఈ సినిమాకు ‘ఓం’ అనే పేరును ఖరారు చేశారు. అయితే ‘ఓం’ అనే పేరును ఖరారు చేశారు. అయితే సెన్సార్ బోర్డు సూచన మేరకు టైటిల్‌ను మార్చారని సాయిపల్లవి వివరించారు.యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ స్వరాలు అందించారు. వండర్?బార్ ఫిల్మ్స్, ఆర్?బేక్ స్టూడియోస్? బ్యానర్లపై ధనుష్, శ్రద్ధా అగర్వాల్, అజ్మత్ జగ్మాగ్ సంయుక్తంగా నిర్మించారు. నవంబరు 20న వరల్డ్?వైడ్?గా గ్రాండ్?గా రిలీజ్ కానుంది.

ఆ సమస్య వాళ్ళ కొన్ని సంవత్సరాలు డిప్రెషన్ లోకి వెళ్లా



నటి బిందు మాధవి తన సినీ ప్రస్థానం, వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లు, ముఖ్యంగా ప్రేమ విషయంలో డిప్రెషన్‌తో పోరాడిన అనుభవాలు, మరియు తెలుగు చిత్ర పరిశ్రమకు తిరిగి రావాలనే తన ఆశయాలను ఇండియాగ్లిట్జ్ తెలుగుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆమె వెల్లడించిన విషయాలు సినీ ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించిన బిందు మాధవి, మొదట చెన్నైకి వెళ్లి మోడలింగ్ చేశారు. ఆ తర్వాత సెగ అనే సినిమా ద్వారా ఆమె సినీ రంగ ప్రవేశం చేశారు.తెలుగులో అవకాయ్ బిర్యానీ చిత్రం ఆమెకు ఒక బ్రేక్ అని చెప్పవచ్చు. ఈ సినిమా తర్వాత ఆమె హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యారు, ఆమె తండ్రి ప్రభుత్వ ఉద్యోగి కావడంతో గుంటూరు, విజయవాడలో పనిచేసేవారు. బిందు మాధవి హైదరాబాద్‌లో స్థిరపడాలని భావించడంతో ఆమె తండ్రి కూడా ట్రాన్స్‌ఫర్ చేయించుకొని వచ్చారు. అయితే, తెలుగులో ఆమె ఆశించిన స్థాయిలో సరైన పాత్రలు లభించలేదు. కేవలం పక్కన నిలబడటం, నవ్వడం, ఒక పాటలో కనిపించడం వంటి పాత్రలే వస్తూ ఉండేవని, వాటి పట్ల తనకు ఆసక్తి లేదని ఆమె స్పష్టం చేశారు. అవకాశాలు బ్రేక్ తీసుకోవాల్సి వచ్చింది. దీనికి గల కారణాలను వివరిస్తూ, ఆమె వ్యక్తిగత సమస్యల కారణంగా డిప్రెషన్‌తో బాధపడినట్లు తెలిపారు.అప్పుడు తనకు వచ్చిన అవకాశాలతో తాను సంతృప్తిగా లేనని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆవె తిరిగి చెన్నైకి వెళ్లి అక్కడ ఆడిషన్స్ ఇచ్చి తమిళ చిత్రాలలో అవకాశాలు సంపాదించారు. తమిళంలో తనకు లభించిన పాత్రలతో ఆమె సంతోషంగా ఉన్నానని పేర్కొన్నారు. అయితే, తమిళంలో కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడే ఆమె సుమారు మూడు నుండి నాలుగు సంవత్సరాలు బ్రేక్ తీసుకోవాల్సి వచ్చింది. దీనికి గల కారణాలను వివరిస్తూ, ఆమె వ్యక్తిగత సమస్యల కారణంగా డిప్రెషన్‌తో బాధపడినట్లు తెలిపారు.

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224